ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
ఏలూరు జిల్లా వార్తలు
5
సోమవారం 18 నవంబరు 2024





పేరుపాలెం సాగర తీరంలో సముద్ర స్నానం చేస్తున్న సందర్శకులు.. బీచ్‌లో టెర్రాయ్ వాహనంపై సందడి

సండే.. సందడి

కార్తీకమాసం మూడో ఆదివారం జిల్లాలోని పర్యాటక ప్రాంతాలతో పాటు ఆధ్యాత్మిక కేంద్రాలు పర్యాటకులు, భక్తులతో సందడిగా మారాయి. మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్‌ను సుమారు 10వేల మంది పర్యాటకులు సందర్శించారని అధికారుల అంచనా. బీచ్‌లో సముద్రంతో స్నానం చేసి తీరం వెంబడి ఆలయాలను దర్శించుకున్నారు. బీచ్‌లో గుర్రాలపై స్వారీ, టెర్రాయ్ వాహనాలను నడుపుతూ ఉత్సాహంగా గడిపారు. ద్వారకాతిరుమల చిన వెంకన్న ఆలయానికి 15 వేల మంది పైబడి భక్తులు విచ్చేసి శ్రీవారు, అమ్మవార్లను దర్శించుకున్నారు. బుట్టాయగూడెం మండలం అటవీ ప్రాంతంలోని గుబ్బల మంగమ్మను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని మొక్కుబడులు తీర్చుకున్నారు.

- మొగల్తూరు/ ద్వారకాతిరుమల/బుట్టాయగూడెం



ద్వారకాతిరుమల ఆలయ అనివేటి మండప ప్రాంతంలో భక్తుల రద్దీ



గుబ్బల మంగమ్మను దర్శించుకుంటున్న భక్తులు

జారి పోతున్నారు..



రైలు నుంచి జారి మరణిస్తున్న ప్రయాణికులు

- అజాగ్రత్తే ప్రమాదాలకు కారణం
- గత రెండేళ్లలో 150 మందికిపైగా మృతి
- ఆచూకీ తెలియని వారెందరో..
- అనాథలుగానే అంత్యక్రియలు

7

మన్యంలో.. ప్రాణదాతలు..



అడవి బిడ్డలకు ఫీడర్ అంబులెన్సుల సేవలు

- అత్యవసర సమయాల్లో ఆస్పత్రులకు తరలింపు
- కేఆర్ పురం ఐటీడీఏ పరిధిలో ఎనిమిది అంబులెన్సులు
- మరో ఐదు కేటాయించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం

బుట్టాయగూడెం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఏలూరు జిల్లా కేఆర్ పురం ఐటీడీఏ పశ్చిమ ఏజెన్సీ ప్రాంతంలో నివాసముంటున్న ఆదివాసీలకు అత్యవసర వైద్యసేవలు అందించ డానికి ఫీడర్ అంబులెన్సులు ఎంతగానో ఉపమోగపడుతు న్నాయి. నిత్యం ఆదివాసీల గ్రామాల్లో పర్యటిస్తూ అనారోగ్యం బాధపడుతున్నవారిని పదుల సంఖ్యలో ఆసుపత్రులకు తరలిం చడంలో ఘనమైన పాత్రను పోషిస్తూ ప్రాణాలను కాపాడుతున్నాయి. ఆదివాసీలకు సేవలం దించడంలో కేఆర్ పురం ఐటీడీఏ ఫీడర్ అంబులెన్సులు రాష్ట్రంలోనే రెండో స్థానంలో ఉన్నాయి. మారుమూల అటవీ ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ఆదివాసీలు అనారోగ్యం బారిన పడినపుడు ఆస్పత్రికి రావడానికి సరైన రోడ్డుమార్గం లేక కొండవాగులు, కాల్వలు, ఎత్తైన కొండలు, గుట్టలు దాటి రావాలంటే కాలాతీతం అయ్యేది. వాహనాలు కూడా వెళ్లలేని గ్రామా లకు ఫీడర్ అంబులెన్సులు వెళ్ళి రోగులను ఆస్పత్రులకు తరలించేలా గతంలో తెలుగుదేశం ప్రభుత్వం ఫీడర్ అంబులెన్సులను రంగంలోకి తెచ్చింది.

ఫీడర్ అంబులెన్సుల సేవలను గుర్తించిన కూటమి ప్రభుత్వం మరింతగా విస్తరించడానికి చర్యలు చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా మరిన్ని అంబులెన్సులను పెంచడానికి శ్రీకారం చుట్టింది. కేఆర్ పురం ఐటీడీఏ పరిధిలో 25 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఉండగా అమరవరం, కుక్కునూరు, ఏలేరుపాడు, కొయిదా, దొరమామిడి, పులిరాముడుగూడెం, అంతర్వేదిగూడెం, కోండ్రుకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఫీడర్ అంబులెన్సులను ఏర్పాటు చేశారు. ఈ అంబులెన్సులు నిత్యం ఆదివాసీ గ్రామాల్లో పర్యటిస్తూ అనారోగ్యంతో బాధపడుతున్నవారిని గుర్తించి దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చేర్చుతాయి. రోజు ముగ్గురు నుంచి నలుగురు బాధితులను ఆసుపత్రులకు చేర్చుతుంటాయి. గర్భిణులకు, బాలింతలు, చిన్న పిల్లలకు అధిక ప్రాధాన్యత ఇస్తారు. నెలకు 300 నుంచి 500 కిలోమీటర్లు వరకు ప్రయా ణిస్తూ 80 నుంచి 120 మంది అనారోగ్యంతో బాధపడుతున్న వారిని ఆస్పత్రుల్లో చేర్చుతుంటారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు 10 కిలో మీటర్లు దూరంలో ఉంటే గ్రామాలకు వెళ్ళి రోగులను ఆస్పత్రికి తరలిస్తారు. డ్రైవర్ కం ఈఎంటీ అవసరమైతే వైద్య సహాయం అందిస్తారు. ఒక్కో అంబులెన్సుకు ఇద్దరు డ్రైవర్లు పనిచేస్తారు. అంబులెన్సుకు మరమ్మతు వస్తే రోజుల వ్యవధిలోనే బాగుచేసి అందుబాటులోకి తీసుకొస్తున్నట్టు అంబులెన్సుల జిల్లా మేనేజర్ జి.శ్రీనివాస్ తెలిపారు. మూడు నెలలకు ఒకసారి షెడ్యూల్ సర్వీస్ చేస్తారని తెలిపారు.



బాలింత ఆస్పత్రికి తరలింపు (ఫైల్)

త్వరలోనే మరో ఐదు అంబులెన్సులు



త్వరలోనే కేఆర్ పురం ఐటీడీఏకు మరో ఐదు అంబు లెన్సులు రానున్నాయి. కొత్త వాటితో కలిపితే ఐటీడీఏ పరిధిలో 13 అంబులెన్సులు అందు బాటులో ఉంటాయి. మరింతమందికి వైద్య సేవలు అందించే అవకాశం ఉంటుంది. ప్రతి గ్రామంలో గ్రామపెద్ద వద్ద ఫీడర్ అంబులెన్సు డ్రైవర్ల ఫోన్ నెంబర్లు ఉండేలా చర్యలు తీసుకున్నాం. ఏ సమయమైనా ఫోన్ వస్తే గ్రామానికి వెళ్లి రోగిని ఆస్పత్రికి తరలించే విధంగా ప్రణాళికలను సిద్ధం చేశాం.

- డాక్టరు జె.సురేష్‌కుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో

చలిగాలి వీస్తోంది..

- నిన్న మొన్నటి వరకు విభిన్న వాతావరణం
- జిల్లాలో ఆదివారం కనిష్ఠ ఉష్ణోగ్రత 20 డిగ్రీల సెంటీగ్రేడ్
- చలిగాలుల తీవ్రతతో అనారోగ్య సమస్యలు

ఏలూరుసిటీ, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో చలి గాలుల తీవ్రత మొదలైంది. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం ఈ ప్రాంతంలో పెద్దగా కనిపించకపోవడంతో చలి తీవ్రత పెరిగింది. మొదట్లో వాతావరణ శాఖ హెచ్చరించినట్టుగా జిల్లాలో చలికాలం ప్రారంభం కాగానే వేడిగాలులు, ఉక్కబోత తప్ప ఎక్కడా చలిగాలుల తీవ్రత కనిపించలేదు. వారం రోజులుగా చలి పెరుగుతూ వస్తోంది. పగటి పూట ఉష్ణోగ్రతలు 29 నుంచి 33 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు నమోదవుతున్నా రాత్రి పూట 20 నుంచి 23 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు నమోదవుతున్నాయి. ఆదివారం పగటి ఉష్ణోగ్రత 33 డిగ్రీల సెంటీగ్రేడ్ నమోదైనా రాత్రి సమయంలో 20 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు ఉష్ణోగ్రత పడిపోయింది. రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు మరింత తగ్గుతాయని, జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో మరింత ఎక్కువగా చలిగాలులు వీస్తాయని వాతావరణ శాఖాధికారులు చెబుతున్నారు. ఏలూరు నగరంతో పాటు జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఇప్పుడిప్పుడే కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చలి తీవ్రత ఎక్కువగా ఉండడంతో రాత్రి సమయాల్లో ప్రయాణాలు చేయాలంటేనే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. చలి తీవ్రతను తట్టుకోవడానికి ప్రజలు ఉన్ని దుస్తులను ఆశ్రయిస్తున్నారు. చలి తీవ్రత కారణంగా ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారు. ముఖ్యంగా జలుబు, జ్వరాలతో పాటు శ్వాసకోస, గొంతు సంబంధిత ఇబ్బందులు ఎదురవుతు న్నాయి. మరోవైపు వాతావరణంలో మార్పులు చోటు చేసుకోవడంతో ఏ రోజు వర్షం పడుతుందో, ఏరోజు వరి మాసూళ్ళు చేయాలో తెలియక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈసారి చలికాలంలోను ఎండల తీవ్రతతో పాటు వర్షాలు అప్పుడప్పుడూ కురుస్తున్నాయి. ఈ విభిన్న పరిస్థితులలో వ్యవసాయ పంటల సాగు కష్టతరంగా తయారైంది.

వారం రోజులుగా ఏలూరులో నమోదైన ఉష్ణోగ్రతలు

తేదీ	ఉష్ణోగ్రతలు
నవంబరు 10	33/21
నవంబరు 11	34/23
నవంబరు 12	32/23
నవంబరు 13	32/23
నవంబరు 14	32/23
నవంబరు 15	33/23
నవంబరు 16	33/22
నవంబరు 17	33/20



ఏలూరు ఆమీనాపేటలో అమ్మకానికి ఉంచిన ఉన్ని దుస్తులు

వెచ్చని దుస్తులొచ్చేశాయ్..

ఏలూరు రూరల్ : శీతాకాలం మొదలు కావడంతో వెచ్చని దుస్తులు వచ్చేశాయి. ఉన్ని దుస్తులు, స్వెటర్లు, మంకీ క్యాప్‌లు, మఫ్లర్, రగ్గులు అమ్మకాలు జోరందుకున్నాయి. ఒడిశా, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, పంజాబ్ రాష్ట్రాలతో పాటు నేపాల్ నుంచి వచ్చిన వ్యాపారులు ఏలూరుతో పాటు జిల్లాలోని మిగిలిన పట్టణాలు, పలు మండల కేంద్రాల్లో రహదారుల వెంబడి దుకాణాలు ఏర్పాటు చేసి విక్రయాలు సాగిస్తున్నారు. నాణ్యత, డిజైన్‌లను బట్టి స్వెటర్ రూ.300 నుంచి రూ.700 వరకు చెవులకు రక్షణగా నిలిచే ఖాన్ పట్టీలు రూ.40 నుంచి రూ.120 వరకు మంకీ క్యాప్ రూ.70 నుంచి రూ.150, చేతి గ్లౌజులు రూ.100, రగ్గులు రూ.800 నుంచి రూ.1500 వరకు వీరివద్ద లభిస్తున్నాయి.

ఆ పనివేళలు.. వర్తిస్తాయేమో!



- జిల్లా ఉపాధ్యాయ వర్గాల్లో ‘పైలట్ ప్రోగ్రాం’ కలకలం

ఏలూరు అర్బన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : పాఠశాలల పనివేళలను ఒకగంట పెంచుతూ, పైలట్ ప్రోగ్రాంగా ఈ నిర్ణయాన్ని కొద్దిరోజులపాటు నెల్లూరు జిల్లాలో అమలు చేయడానికి అక్కడి డీఈవో ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో రాబోయే రోజుల్లో రాష్ట్రమంతటా ఇదే పరిస్థితి ఎదురవుతుందే మోనన్న సందేహాలు జిల్లా ఉపాధ్యాయ వర్గాల్లో వ్యక్తమవుతున్నాయి. ఈ పైలట్ ప్రోగ్రాం ఉత్తర్వులు శనివారం విడుదల కాగా, ఆదివారం ఉదయం నుంచే సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పాటు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల్లో ఇదే విషయం చర్చనీయాంశమైంది.

సిలబస్‌లోని ప్రతీ పాఠ్యాంశాన్ని ఉపాధ్యాయుడు సమగ్రంగా బోధించడానికి అవకాశం ఇచ్చే ఉద్దేశంతో పాఠశాలల పనివేళలను ఉదయం 9 నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్ణయిస్తూ పైలట్ ప్రోగ్రాంగా ఈ నెల 25 నుంచి 30వ తేదీ వరకు నెల్లూరు జిల్లాలో మండలానికి ఒక హైస్కూలులో అమలు చేయాలని అక్కడి డీఈవో జారీ చేసిన ఉత్తర్వులు ఇక్కడి జిల్లా ఉపాధ్యాయ వర్గాల్లో కలకలాన్నే రేపాయి. వాస్తవానికి ప్రస్తుత విద్యా సంవత్సరానికి (2024-25) పాఠశాల విద్యాశాఖ ముందుగానే విడుదల చేసిన అకడమిక్ కేలండర్ ప్రకారం పాఠశాలల పనివేళలు ఉదయం 9నుంచి సాయంత్రం 5 గంటలవరకు నిర్ణయించి, ఇందులో సాయంత్రం 4గంటల నుంచి 5గంటల వరకు అంటే ప్రత్యేక పీరియడ్‌ను రెమిడియల్ క్లాసుగా నిర్దేశించారు. ఇక పైలట్ ప్రోగ్రాంలో ప్రస్తుతం వున్న 8 పీరియడ్లనే కొనసాగిస్తూ, రెమిడియల్ క్లాసుస్థానే మొత్తం పీరియడ్ల నిడివిని 5నుంచి 10 నిమిషాలపాటు అదనంగా పెంచి పనివేళలను యధాతథంగా ఉంచారు. అకడమిక్ కేలండర్ ప్రకారమైతే చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి రెగ్యులర్ పాఠ్యాంశాలనే సాయంత్రం 4నుంచి 5గంటల వరకు రెమిడియల్ క్లాసులో మరోసారి బోధించడం ద్వారా అదనపు తర్ఫీదు ఇవ్వాలని రాష్ట్రమంతటికీ వర్తించేలా ఇంతకు ముందు సూచించారు. అయితే ఈ రెమిడియల్ క్లాసు నిర్వహణను తప్పనిసరి చేయకుండా హెచ్‌ఎం, టీచరు అభీష్టం మేరకు స్వచ్ఛందమేనంటూ వెసులుబాటు ఇచ్చారు. రెమిడియల్ క్లాసును జిల్లాలో పదో తరగతి విద్యార్థులకు తప్పనిసరిచేసి, దీనిని క్లాసు టీచరు తీసుకోవాల్సిందేనంటూ ఇటీవల జిల్లా నుంచి బదిలీ అయిన పూర్వపు డీఈవో అబ్రహం మౌఖిక ఉత్తర్వులు జారీ చేసినా చాలాచోట్ల అమలు కాలేదు. దీంతో దాదాపు అన్ని పాఠశాలలు సాయంత్రం 4గంటల వరకే పని చేస్తున్నాయి. తాజాగా అకడమిక్ కేలండర్ మేరకు స్కూలు పనివేళలను ఉదయం 9 నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్ణయించే విషయమై ఇటీవల అన్ని జిల్లాల నుంచి అభిప్రాయాలను సంబంధిత ఆర్జేడీలు కాన్ఫిడెన్షియల్‌గా సేకరించారు. ఈ క్రమంలోనే తొలుత నెల్లూరు జిల్లాలో పైలట్ ప్రోగ్రాంగా కొద్దిరోజులపాటు అమలు చేసి, క్షేత్రస్థాయిలో సాధ్యాసాధ్యాలు, ఉపాధ్యాయులు/ఉపాధ్యాయ సంఘాల నుంచి ఏమైనా అభ్యంతరాలు వంటివి పరిగణనలోకి తీసుకుని వచ్చే విద్యాసంవత్సరం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అకడమిక్ కేలండర్ ప్రకారం పనివేళలను అమలుచేసే ఆలోచనలో ఉన్నతాధికారులున్నట్టు సమాచారం. దీనికను గుణంగానే నెల్లూరు జిల్లాలో కొన్ని పాఠ శాలలకు పెంచిన పనివేళలపై వచ్చే ప్రయోజనాలు, అభ్యంతరాలను క్రోడీకరించి ఫీడ్‌బ్యాక్‌ను పాఠశాలవిద్య ఉన్నతాధికారులకు పంపనున్నట్టు అక్కడి డీఈవో జారీచేసిన ఉత్తర్వుల్లో పేర్కొనడం గమనార్హం. వాస్తవానికి ప్రైవేటు పాఠశాలల్లో సాయంత్రం తరగతులు ముగిసిన వెంటనే అక్కడే రెమిడియల్ క్లాసుల పేరుతో విద్యార్థులకు అదనపు క్లాసులద్వారా బోధిస్తున్నందున ఇక విద్యార్థులు ఇంటికివచ్చి మళ్ళీ చదవాల్సిన అవసరం ఉండదని, ఇదే విధానాన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కూడా అమలు చేయడానికే చివరి పీరియడ్‌ను ప్రస్తుత అకడమిక్ కేలండర్‌లో రెమిడియల్ క్లాసుగా నిర్వహించేందుకు నిర్దేశించారని విద్యాశాఖవర్గాలు చెబుతున్నాయి. కాగా పైలట్ ప్రోగ్రాంను రాష్ట్రవ్యాప్తంగా విస్తరించేందుకు ఇంతవరకు అధికారిక ప్రకటన లేదు.

పనివేళలను పెంచొద్దు
ఏపీటీఎఫ్ డిమాండ్

హైస్కూళ్ల పనివేళలను ఉదయం 9 నుంచి సాయంత్రం 5గంటల వరకు అమలు చేయాలని నెల్లూరు జిల్లా డీఈవో పైలట్ ప్రోగ్రాం ఉత్తర్వులను జారీ చేయడం సరైంది కాదని ఏపీటీఎఫ్-1938 జిల్లా నాయకులు జి.కృష్ణ, రత్నంబాబు, మోహన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా గతంలో పని వేళలు ఉదయం 9.45 నుంచి సాయంత్రం 4.40 గంటల వరకు ఉండగా, ప్రభుత్వం సమీక్షించి ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకే పనిచేసేలా పని వేళలను సవరించిందని వివరించారు. స్కూలుకు విద్యార్థులు సగటున ఐదు కిలో మీటర్ల పైబడి దూరం నుంచి వస్తున్నందున విద్యార్థుల భద్రత దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకుందని, తాజా నిర్ణయం వల్ల డ్రాపవుట్ల శాతం పెరుగుతుందని ఆరోపించారు. పైలట్ ప్రోగ్రాం ఉత్తర్వులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.



ఎర్రగుంటపల్లిలో జరిగిన భూ నిర్వాసితుల సమావేశంలో పాల్గొన్న రైతులు

కొత్త అవార్డు ప్రకటించి.. పరిహారం ఇవ్వాలి

చింతలపూడి ఎత్తిపోతల భూ నిర్వాసితుల సమావేశం డిమాండ్

చింతలపూడి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : చింతలపూడి ఎత్తిపోతల పథకానికి సంబంధించి గతంలో ఇచ్చిన అవార్డును రద్దు చేసి కొత్త అవార్డు ప్రకటిస్తూ రైతులకు ఇప్పుడున్న ధరలకు అనుగుణంగా నష్టపరిహారం ఇప్పించాలని రైతులు కోరారు. చింతలపూడి ఎత్తిపోతల భూనిర్వాసితుల పోరాట సమితి సమావేశం ఎర్రగుంట పల్లిలో ఆదివారం జరిగింది. జిల్లా రైతు సంఘ అధ్యక్షుడు సోమశేఖర్ మాట్లాడుతూ భూముల ధరలు పెరిగాయని, రైతులకు న్యాయమైన ధర ఇవ్వాలని ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ ప్రభుత్వాన్ని కోరడంపై కృతజ్ఞతలు తెలిపారు. అయితే కొత్త అవార్డు ప్రకటించి ఇప్పుడున్న ధరలకు అనుగుణంగా నష్ట పరిహారం ఇప్పించేలా కృషి చేయాలని కోరారు. బోర్లు, గొట్టపు బావులు, షెడ్లు, ఆదాయాన్ని ఇచ్చే వృక్షాలు కోల్పోతే వాటికి కూడా నష్ట పరిహారంలో న్యాయం చేయాలన్నారు. కొత్త అవార్డు ప్రకటిస్తూ రైతులతో సమావేశం జరిపి అమలు చేయాలన్నారు. ఫస్ట్‌ఫేజ్ పనులు పూర్తి చేసి చింతలపూడి ఏరియాకు సాగు, తాగునీరు ఏవిధంగా ఇస్తారో రైతులకు వివరించాలన్నారు. సమావేశంలో సి.హెచ్.అంజిబాబు, తెగడ వెంకన్న, పుప్పాల చెన్నయ్య, జగ్గవరపు ప్రసాద్, పలువురు రైతులు పాల్గొన్నారు.

దైవ దర్శనానికి వెళ్లొచ్చేలోగా.. దోచేశారు

- చెక్కపల్లిలో భారీ చోరీ
- రూ.65 లక్షల బంగారం, వెండి.. రూ.4 లక్షల నగదు అపహరణ

ముసునూరు, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): మండలంలోని చెక్కపల్లిలో శనివారం రాత్రి ఒక ఇంటిలో భారీ చోరీ జరిగింది. ఈ చోరీలో నగదు, బంగారు ఆభరణాలు, వెండి వస్తువులను అపహరణకు గురయ్యాయి. పోలీసులు తెలిపిన వివరాలివి.. గ్రామానికి చెందిన మండలపు రాధాకృష్ణ ఈ నెల 14వ తేదీన కుటుంబ సమేతంగా పెద్ద తిరుపతి వెళ్ళారు. ఈ క్రమంలో ఆదివారం ఉదయం పనిమనిషి వాకిలి ఊడ్చేందుకు రాగా, ఇంటి ఇంటి తలుపులు తెరచి ఉండటం చూసి, సమీప నివాసితులను పిలవడంతో వారు వచ్చి చూడగా తలుపులకు వేసిన లాక్ పగులకొట్టి ఉంది. దీంతో దొంగతనం జరిగినట్లు గుర్తించి తిరుగు ప్రయాణంలో ఏలూరుకు చేరు కున్న ఇంటి యజమాని రాధా కృష్ణకు ఫోన్ ద్వారా సమా చారం ఇచ్చారు. దీంతో అతను హుటా హుటీన ఉదయం 9గంటల కల్లా ఇంటికి చేరు కుని, ముసునూరు పోలీసులకు సమాచారం ఇచ్చారు. నూజి వీడు రూరల్ సీఐ రామకృష్ణ, ముసునూరు ఎస్‌ఐ ఎం.చిరం జీవి, చాట్రాయి ఎస్‌ఐ డి.రామకృష్ణ ఘటనా స్థలిని పరిశీలించారు. డాగ్‌స్క్వాడ్, క్లూజ్ టీమ్‌లను రప్పించి ఆధారాలను సేకరించారు. రాత్రి నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి ప్రసాద్ కూడా చోరీ జరిగిన తీరును పరిశీలించారు. బాధిత కుటుంబ సభ్యుల నుంచి వివరాలు అడిగితెలుసుకుని నమోదు చేశారు. ఈ చోరీలో రూ.62 లక్షల 50 వేలు విలువగల 104 కాసుల బంగారు ఆభరణాలు, రూ.2లక్షల 50 వేలు విలువ గల రెండున్నర కేజీల వెండి వస్తువులు, రూ.4లక్షలు నగదు అపహరించుకు పోయిన్నట్టు బాధితుడు రాధాకృష్ణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించినట్టు సీఐ రామకృష్ణ తెలిపారు.



చెక్కపల్లిలో చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న డీఎస్పీ ప్రసాద్

జీలకర్రగూడెంలో నేడు గట్టు తీర్థం

7



హాట్ హిట్స్

ఈ వారం అమెజాన్ మ్యూజిక్‌లో దేశవ్యాప్తంగా ట్రెండ్ అవుతున్న టాప్-10 బాలీవుడ్ పాటలు...

1. ఆజ్ కీ రాత్ (స్త్రీ-2)
2. భూల్ భులాయా (భూల్ భులాయా3)
3. తౌబా తౌబా (బ్యాడ్ న్యూజ్)
4. జో తుమ్ మేరే హో (జో తుమ్ మేరే హో)
5. జా రాంరఝున్ (దో పత్తీ)
6. ఆయీ నై (స్త్రీ-2)
7. సాజ్‌నీ రే (లా పతా లేడీస్)
8. అఖియా గులాబ్ (తేరీ బాతోమ్‌మే ఐసా ఉల్ఝా జియా)
9. అపనా బనాలే (భేడియా)
10. మిలియనీర్ (గ్లోరీ)

ట్రెండింగ్ టాప్ తెలుగు సాంగ్: చుట్టమల్లే చుట్టేస్తాంది (దేవర)

సెలబ్ టాక్

దేనికైనా రెడీ..!

బాలీవుడ్‌లోకి మరో వారసురాలు వచ్చింది.
ఆమె ఎవరో కాదు... హీరో వరుణ్ ధావన్ అన్న కూతురు...
'బిన్ని అండ్ ఫ్యామిలీ' కథానాయిక... అంజినీ ధావన్.
వెండితెరపై వెలిగిపోవాలన్న ఆశయంతో... కొన్నేళ్లు పరిశ్రమలోనే పని చేసి... అనుభవం గడించింది.
తొలి చిత్రంతోనే మంచి హిట్ సొంతం చేసుకోవడమే కాదు... అగ్ర నటుల ప్రశంసలు కూడా అందుకుంది.



అంజినీ ఇంట్లో అందరూ సినీ పరిశ్రమతో అనుబంధం ఉన్నవారే. తాతయ్య అనిల్ ధావన్ వెటరన్ నటుడు. ఆయన కుమారుడు, అంజినీ తండ్రి సిద్ధార్థ్ ధావన్ బుల్లితెర నటుడు. హిట్ చిత్రాల దర్శకుడు డేవిడ్ ధావన్ పినతాత. డేవిడ్ తనయుడు, ప్రముఖ హీరో వరుణ్ ధావన్ ఆమెకు వరుసకు బాబాయి. చిన్నప్పటి నుంచీ సినీ వాతావరణంలోనే గడిపిన అంజినీకి సాధారణంగానే నటనపై మక్కువ పెరుగుతూ వచ్చింది. ముంబయిలో పుట్టి పెరిగిన ఆమె... డిగ్రీ తరువాత కెరీర్‌పై పూర్తి శ్రద్ధ పెట్టింది. అయితే కుటుంబ నేపథ్యం, ఇంట్లోవాళ్ల ప్రోత్సాహం ఉన్నా... తొలుత తనను తాను పూర్తి స్థాయిలో సిద్ధం చేసుకోవాలని అనుకుంది. ఆ తరువాతే తెర మీద కనిపించాలనే పట్టుదలతో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పరిశ్రమలో అడుగుపెట్టింది. వరుణ్ ధావన్ 'కూలీ నంబర్-1'కు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేసింది. అప్పుడప్పుడూ బామ్మ రష్మీ ధావన్ యాక్టింగ్ స్కూల్లోని విద్యార్థులతో కలిసి నటనలో మెళకువలు కూడా నేర్చుకుంది. ఇలా ఎక్కడ అవకాశం దొరికినా దాన్ని ఉపయోగించుకొంటూ... తనలోని నటికి మరిన్ని వన్నెలద్దింది. వీటన్నిటి ఫలితం తొలి చిత్రం 'బిన్నీ అండ్ ఫ్యామిలీ'లోనే కనిపించింది. సినిమా చూసినవారందరూ... ఆమెకు అది మొదటి సినిమా అనుకోలేదట. అంతలా అదరగొట్టింది నటనలో. ఇక ఎంతో సహజంగా నటించిందనేది విమర్శకుల మాట.

వేరొక ఆడిషన్‌లో చూసి...

'బిన్నీ అండ్ ఫ్యామిలీ'లో అవకాశం కూడా విచిత్రంగా వచ్చింది అంజినీకి. "వేరొక సినిమా కోసం ఏడాదిగా ఆడిషన్లు ఇస్తున్నా. అది సంజయ్ త్రిపాఠీ దృష్టిలో పడింది. తను తీయబోయే చిత్రంలో 'బిన్నీ' పాత్రకు నేనైతే సరిగ్గా సరిపోతానని ఆయన భావించారట. వెంటనే నన్ను ఆడిషన్స్‌కు పిలిచారు. నా నటన నచ్చింది. అలా 'బిన్నీ అండ్ ఫ్యామిలీ'లో అవకాశం రావడమే కాదు... నటిగా నా కెరీర్ కూడా ప్రారంభమైంది" అంటూ ఓ మ్యాగజైన్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో వెల్లడించింది అంజినీ.



'నా జీవితానికి దగ్గరైన పాత్ర'...

ఈ చిత్రంలో కొన్ని సన్నివేశాలను లండన్‌లో చిత్రీకరించాడు సంజయ్. నెల రోజులపాటు సాగిన ఆ షెడ్యూల్‌లో 'పంకజ్ కపూర్, హిమని శివ్‌పురి, రాజేష్‌కుమార్ లాంటి సీనియర్లతో కలిసి పని చేయడంవల్ల ఎంతో నేర్చుకొనే అవకాశం లభించింది. అంతా ఒక కుటుంబ సభ్యుల్లా కలిసిపోయారు. నెల రోజులూ ఎంతో సరదాగా గడిచిపోయాయి. అదీకాకుండా 'బిన్నీ' పాత్ర నిజ జీవితంలో నాకు చాలా దగ్గరగా ఉంటుంది. కొన్ని సన్నివేశాలు చేస్తున్నప్పుడు, ముఖ్యంగా బామ్మ పాత్రధారి నా చిరిగినట్టుండే ఫ్యాషన్ జీన్స్ చూసి ఇదేంటని ప్రశ్నించినప్పుడు మా నాన్న గుర్తుకువచ్చారు. ఆయన కూడా ఇంట్లో నా డ్రెస్‌లు చూసి జోకులు వేసేవారు' అంటూ తన అనుభవాలు పంచుకుంది అంజినీ. డేవిడ్, వరుణ్ ధావన్ ఎప్పుడూ ఆమెకు అండగా ఉంటారు. ముఖ్యంగా ఈ చిత్రం ప్రచార కార్యక్రమాల్లోనే కాకుండా, షూటింగ్ సమయంలో కూడా వరుణ్ అంజినీకి మద్దతుగా నిలిచాడు. తన ఇన్‌స్టా, ఎక్స్ ఖాతాల్లో ఆమె గురించి, ఆమె చిత్రం గురించిన విశేషాలను పంచుకున్నాడు. సినిమా విడుదల తరువాత కూడా అంజినీని ప్రత్యేకంగా అభినందించాడు.

నిరూపించుకొంటేనే...

"నా సినిమా విడుదలకు ముందు కొందరు 'బాలీవుడ్‌లో బంధుప్రీతికి మరో నిదర్శనం' అంటూ కించపరిచేలా నాపై వ్యాఖ్యలు చేశారు. పరిశ్రమలో పరిచయాలవల్ల కష్టపడకుండానే మొదట్లో ఒకటి రెండు అవకాశాలు వస్తాయేమో! కానీ మనలో సామర్థ్యం లేకపోతే ఇక్కడే కాదు, ఏ రంగంలోనూ నిలదొక్కుకోలేము. మనల్ని మనం నిరూపించుకొంటేనే మనుగడ. నటిగా తెరమీద కనిపించడానికి ముందు సినీ నిర్మాణంలో ప్రతి క్రాఫ్ట్ గురించీ తెలుసుకోవాలని అనుకున్నాను. అందుకే తొలుత బాబాయి సినిమాకు అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేశాను. షూటింగ్ స్పాట్‌కు ఉదయాన్నే వెళ్లిపోయేదాన్ని. కెమెరా, లైటింగ్, లొకేషన్లు... ఇలా అన్నిటి మీద ఒక అవగాహన వచ్చాకనే నటన గురించి ఆలోచించాను" అంటుంది అంజినీ.

మంచి స్నేహితులు...

'కూలీ నంబర్-1' షూటింగ్‌లో వరుణ్, ఆ చిత్ర కథానాయిక సారా అలీఖాన్‌తో ఎంతో సరదాగా గడిచిపోయేదని, తారలపై వచ్చే గాసిప్స్ మీద మాట్లాడుకొని నవ్వుకొనేవారమని చెప్పింది ఇరవై నాలుగేళ్ల అంజినీ. 'వరుణ్‌ను ఎప్పుడూ బాబాయిగా చూడలేదు. అన్నయ్యలాగా భావిస్తాను. తను నన్ను ఎంతో గారాబంగా చూసుకొంటాడు' అంటున్న అంజినీకి సంజయ్ కపూర్ కుమార్తె, నటి షనయ కపూర్, బోనీ- శ్రీదేవిల చిన్న కూతురు ఖుషీ కపూర్ మంచి మిత్రులు. 'నా సినిమా ప్రివ్యూ నుంచి బయటకు వచ్చేటప్పుడు వాళ్ల కళ్లు చమర్చాయి. నా నటన బాగుందని అభినందించారు' అంటూ తన ఆనందాన్ని పంచుకుంది అంజినీ.

అన్నీ చెయ్యాలి...

మొదటి చిత్రంతోనే మంచి నటిగా ప్రశంసలు అందుకున్న అంజినీ... భవిష్యత్తులో అన్ని రకాల పాత్రలూ చేయాలని అనుకొంటోంది. 'యాక్షన్, కామెడీ, ప్రేమ కథలు, సైకో థ్రిల్లర్లు అనే తేడా లేకుండా ప్రతి పాత్రా పోషించాలి. విలక్షణ నటిగా ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోవాలి'... అని కోరుకొంటున్న అంజినీ ఏ పాత్రకైనా రెడీ అంటోంది. ఆమెకు ఇన్‌స్టాలో ఫాలోవర్స్ కూడా తక్కువేంలేరు. ఫ్యాషన్ ఐకాన్‌గా తెరంగేట్రానికి ముందే లక్షలమంది అభిమానులను సంపాదించుకున్న ఆమె... తరచూ వెరైటీ డ్రెస్సుల్లో ఫొటోలు అప్‌లోడ్ చేస్తుంటుంది. వాటికి లైక్‌లూ లక్షల్లోనే. ఫిట్‌గా ఉండటానికి యోగా, జిమ్నాస్టిక్స్‌ను తన దినచర్యల్లో భాగంగా చేసుకుంది.

నవ్య | చిత్రజ్యోతి

ఆ స్వేచ్ఛ మాకూ ఉంది

- విష్వక్‌సేన్


'ఒక సినిమా బాగోగుల గురించి విమర్శకులు, సమీక్షకులు ఎంతటి విశ్లేషణ అయినా చేయవచ్చు కానీ ఆ వంకతో వ్యక్తిత్వ హననానికి పాల్పడేలా ఉండకూడదు. మీలాగా మాకూ భావ ప్రకటన స్వేచ్ఛ ఉంటుందని గుర్తుంచుకోవాలి' అని హీరో విష్వక్‌సేన్ అన్నారు. ఆయన కథానాయకుడిగా రవితేజ ముళ్లపూడి దర్శకత్వం వహించిన చిత్రం 'మెకానిక్ రాకీ'. మీనాక్షి చౌదరి, శ్రద్ధా శ్రీనాథ్ కథా



నాయికలు. రామ్ తాళ్లూరి నిర్మాత. ఈ నెల 22న ఈ చిత్రం విడుదలవుతోంది. ఈ సందర్భంగా ఆదివారం వరంగల్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. విష్వక్‌సేన్ మాట్లాడుతూ "మెకానిక్ రాకీతో మా నిర్మాత రామ్ గర్వపడేలా చేస్తా. పది సినిమాల అనుభవంతో చెబుతున్నా మంచి సినిమా తీశాం. ఐదు నిమిషాలు కూడా బోర్‌కొట్టదు. మా సినిమాను ఆదరించండి' అని ప్రేక్షకులను కోరారు. రామ్ తాళ్లూరి మాట్లాడుతూ 'విష్వక్‌సేన్ కష్టపడి, ఇష్టపడి చేసిన సినిమా ఇది. కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలున్నాయి. మీ అందరికీ నచ్చుతుందనే నమ్మకం ఉంది' అని అన్నారు. యువతను, మాస్ ప్రేక్షకులను ఆకట్టుకునే అంశాలతో తెరకెక్కిన చిత్రమిదని మీనాక్షి చౌదరి తెలిపారు. సందేశం, వినోదం కలబోతగా రూపొందిన చిత్రమిదని శ్రద్ధా శ్రీనాథ్ చెప్పారు.

కొత్తగా...

రిమాండ్‌కు కస్తూరి



తమిళ నాడులో నివసిస్తున్న తెలుగు వారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో నటి కస్తూరికి ఎగ్మోర్ మెట్రోపాలిటన్ కోర్టు 12 రోజుల రిమాండ్ విధించింది. దీంతో ఆమెను పుళల్ సెంట్రల్ జైలుకు తరలించారు. 'అధికార దుర్వినియోగాన్ని ముగింపు పలికి న్యాయాన్ని గెలిపించాల'ని కోర్టు వెలుపల కస్తూరి మీడియాతో అన్నారు. మధురై కోర్టు ముందస్తు బెయిల్ నిరాకరించడంతో హైదరాబాద్‌లో తలదాచుకున్న కస్తూరిని శనివారం పోలీసులు అదుపులోకి తీసుకొని తమిళనాడుకు తరలించిన విషయం తెలిసిందే.



పట్నాలో పుష్ప రూల్

'నేను మొదటిసారి బిహార్‌కు వచ్చాను. నా హిందీ అంత బావుండదు. తప్పులు మాట్లాడితే క్షమించండి. ఎవరికీ తలవంచని పుష్ప నేడు మీ ముందు తలవంచుతున్నాడు. మీ అభిమానమే 'పుష్ప 2: ది రూల్' లాంటి మంచి చిత్రాన్ని తీయడానికి మాకు ప్రేరణ' అని అల్లు అర్జున్ అన్నారు. ఆయన హీరోగా సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'పుష్ప 2'. ఈ చిత్రం ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని బిహార్ రాజధాని పట్నాలో భారీ జనసందోహం మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లు అర్జున్ మాట్లాడుతూ "పుష్ప' చిత్రాన్ని పెద్ద హిట్ చేసిన ప్రేక్షకులందరికీ ధన్యవాదాలు. ఆ సినిమా సూపర్‌హిట్ అయ్యిందంటే ఆ గొప్పదనం నాది కాదు, ప్రేక్షకులదే. మీ ప్రేమే 'పుష్ప 2: ది రూల్' చిత్రాన్ని ఇంత గొప్పగా తీయడానికి కారణమైంది. డిసెంబర్ 5న మీ ముందుకు రాబోతోంది. తప్పకుండా మీ అందరినీ అలరిస్తుంది. మీ సమక్షంలో ట్రైలర్ విడుదల కార్యక్రమాన్ని నిర్వహించడం నాకు దక్కిన గౌరవంగా భావిస్తున్నాను' అని చెప్పారు. రష్మిక మందన్న మాట్లాడుతూ 'ఇంతమంది అభిమానులు 'పుష్ప' ప్రపంచంలోకి వచ్చినందుకు నాకు సంతోషంగా ఉంది. రెండు సంవత్సరాలుగా అభిమానులు ఈ సినిమా కోసం ఎదురుచూస్తున్నారు. మీ అందరి అంచనాలకు మించి సినిమా ఉండబోతోంది' అని తెలిపారు. 'పట్నా ప్రజల నుంచి ఈ స్థాయి ఆదరణను ఊహించలేదు. ఈ గొప్పదనం అల్లు అర్జున్, సుకుమార్‌కు దక్కుతుంది' అని నిర్మాత యలమంచిలి రవి, నవీన్ యెర్నేని తెలిపారు. 'పుష్ప 2' చిత్రం ట్రైలర్ విడుదల కార్యక్రమం భారీ ఎన్నికల ప్రచార సభను తలపించింది. దేశవ్యాప్తంగా ఉన్న అల్లు అర్జున్ అభిమానులు తరలివచ్చారు. గాంధీ మైదానం జనాలతో కిటకిటలాడిపోయింది. ఈ కార్యక్రమానికి సుమారు రెండు లక్షలమంది హాజరయ్యారని అంచనా. "పుష్ప అంటే ఫైర్ కాదు వైల్డ్ ఫైర్' అంటూ ఆయన చెప్పిన డైలాగ్‌లకు అభిమానుల కేరింతలతో సభాప్రాంగణం మార్మోగింది. బిహార్ డిప్యూటీ సీఎం విజయ్ సేన సాహెబ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పశుపాలకుడిగా ప్రణవ్



వెండితెరపైన సాదా సీదా పాత్రలను అద్భుతంగా పోషించే తారలు నిజ జీవితంలో అలా జీవించగలరా? అంటే 'కష్టమే' అని చెప్పాలి. కానీ మలయాళ మెగా స్టార్ మోహన్‌లాల్ కొడుకు ప్రణవ్ మాత్రం స్టార్‌డమ్‌ను పక్కన పెట్టి దేశం కాని దేశంలో అనామకంగా జీవిస్తున్నాడు. ప్రస్తుతం స్పెయిన్‌లో 'వర్క్ అవే' అనే కార్యక్రమంలో భాగంగా ఆయన ఓ పొలంలో కష్టపడి పనిచేస్తున్నారు. పశుపాలకుడిగా గొర్రెలు, మేకలు, గుర్రాలను కాస్తున్నారు ప్రణవ్. నటుడిగా పోషించాల్సిన విభిన్న పాత్రల్ని తన కొడుకు నిజజీవితంలో పోషిస్తున్నారని ప్రణవ్ తల్లి సుచిత్ర ఓ ఇంటర్వ్యూలో చెప్పడంతో ఈ విషయం అందరికీ తెలిసింది. ఒక సూపర్‌స్టార్‌కి కొడుకు, ఆగర్భ శ్రీమంతుడు అయినా విలాసవంతమైన జీవన శైలిని వదిలి ఇలా సాదాసీదాగా గడుపుతున్న ప్రణవ్‌ను నెటిజన్లు అభినందిస్తున్నారు. 2002లో 'ఒన్నమన్' అనే సినిమాతో బాలనటుడిగా అరంగేట్రం చేసిన ప్రణవ్.. 'పునర్జనీ' చిత్రంతో ఉత్తమ బాలనటుడిగా కేరళ రాష్ట్ర చలనచిత్ర అవార్డు అందుకున్నారు. 2018లో జీతూ జోసెఫ్ దర్శకత్వంలో 'ఆది' అనే చిత్రంతో హీరోగా పరిచయమయ్యారు. ఈ సినిమా ఆ ఏడాది అత్యధిక వసూళ్లు అందుకున్న చిత్రంగా నిలవడమే కాకుండా ప్రణవ్‌కు ఉత్తమ నటుడిగా సైమా అవార్డునూ తెచ్చిపెట్టింది. ప్రణవ్ కేవలం నటుడిగానే కాకుండా ప్లేబ్యాక్ సింగర్‌గా, పాటల రచయితగానూ మంచి గుర్తింపు తెచ్చుకున్నాడు.

గాయకుడు అనురాగ్ కులకర్ణి, గాయని రమ్య బెహర వివాహ బంధంలోకి అడుగుపెట్టారు. ఈ వేడుకకి సంబంధించిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరలవుతున్నాయి. కొద్దిమంది కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.





సంగీత దర్శకుడు ఎమ్.ఎమ్.కీరవాణి చిన్న కుమారుడు శ్రీ సింహ, సీనియర్ నటుడు మురళీ మోహన్ మనవరాలు రాగ వివాహం త్వరలోనే జరగనుంది. ఆదివారం గోల్కొండ రిసార్ట్స్‌లో ప్రీ వెడ్డింగ్ సెలబ్రేషన్స్ నిర్వహించారు. ఈ వేడుకలో ఆంధ్రజ్యోతి గ్రూప్ సంస్థల మేనేజింగ్ డైరెక్టర్ వేమూరి రాధాకృష్ణ, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు సహా పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు.

రూ. పదికోట్ల వీడియో ఫ్రీగా చూడండి





నటి నయనతార బయోపిక్‌గా నెట్‌ఫ్లిక్స్ తెరకెక్కించిన డాక్యుమెంటరీ 'నయనతార: బియాండ్ ద ఫేరీ టేల్'. దీనికోసం 'నానుమ్ రౌడీ దాన్' సినిమా సమయంలో షూట్ చేసిన మూడు సెకన్ల క్లిప్‌ను వాడుకున్నందుకు రూ.పది కోట్లు ఇవ్వాలని నటుడు, నిర్మాత ధనుష్ కోరారని.. ఇందుకు ఆయనని విమర్శిస్తూ నయనతార ఓ బహిరంగ లేఖ రాసిన సంగతి తెలిసిందే. అయితే నయనతారను సపోర్ట్ చేస్తూ ఆదివారం ఆమె భర్త విఘ్నేష్ శివన్ ఇన్‌స్టాగ్రామ్ వేదికగా రెండు పోస్టులు పెట్టారు. అందులో ఒకదాంట్లో.."కేవలం మూడు సెకన్లకు ధనుశ్ రూ.పది కోట్లు డిమాండ్ చేసిన వీడియో ఇదే. మీరంతా ఫ్రీగా చూసేయ్యండి" అని ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో షేర్ చేశారు. అంతటితో ఆగకుండా... మరో పోస్ట్‌లో.. 2017లో 'సక్క పోడు పోడు రాజా' సినిమా ఆడియో ఫంక్షన్‌లో ధనుశ్ మాట్లాడిన వీడియోను కూడా షేర్ చేశారు. అందులో ప్రేమను పంచడం గురించి.. నటీనటులు పనిచేసే చోట ఉండాల్సిన వాతావరణం గురించి ధనుశ్ మాట్లాడారు. ఆ వీడియోకి కౌంటర్‌గా "జీవించండి.. ఇతరులని స్వేచ్ఛగా జీవించనివ్వండి. ప్రేమను పంచండి.. ఓం నమః శివాయ. మీరు చెప్పినవి ముందు మీరు పాటించండి. కనీసం మీ అభిమానుల కోసమైనా" అని పేర్కొన్నారు. అయితే ఈ పోస్టులను కొద్దిసేపటికే విఘ్నేష్ శివన్ తొలగించడం గమనార్హం. మరోవైపు గాయని సుచిత్ర, ధనుశ్ ఎంతో మంది హీరోయిన్లను వేధించారని ఆరోపించారు.



గట్టుపైగల బౌద్ధ ఆరామాలు.. పాలరాతితో నిర్మించిన బౌద్ధ స్థూపం

బౌద్ధారామాలను పరిరక్షించాలి

జీలకర్రగూడెంలో నేడు గట్టు తీర్థం

కామవరపుకోట, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : బౌద్ధ చరిత్రకు ఆనవాళ్లుగా ఉన్న బౌద్ధారామాలను పరిరక్షించకపోతే భవిష్యత్తులో అవి కాల గర్భంలో కలిసిపోయే ప్రమాదం ఉందని పర్యాటకులు, పరిశోధకులు పేర్కొం టున్నారు. కామవరపుకోట మండలం జీలకర్రగూడెం వద్ద ఉన్న బౌద్ధారామాలను అభి వృద్ధి చేస్తే ఆ ప్రాంతమంతా పర్యాటక కేంద్రంగా మారుతుందని, తద్వారా జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని పలువురు పేర్కొంటున్నారు. పచ్చని చెట్లు, కొండపై ఏక శిలా నిర్మితమైన ధర్మలింగేశ్వరస్వామి పెద్ద బౌద్ధలింగం, పర్యాటకులను ఆకట్టుకుంటాయి. బౌద్ధుల చైత్యాలు, గుహలు, ప్రాచీన కట్టడాలు, పాలరాతి బౌద్ధ స్థూపాలు ఉన్నాయి. ధర్మలింగేశ్వరస్వామి ఆలయం వద్ద ఈ కార్తీకమాసంలో ప్రతీ సోమవారం మహిళలు దీక్ష చేస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందనే నమ్మకం ప్రజల్లో నెలకొంది. దీంతో కార్తీకమాసంలోని సోమవారం ధర్మలింగేశ్వరస్వామి సన్నిధిలో మహిళలు తలార చన్నీటి స్నానం సాష్టాంగ ప్రణామాలు చేస్తారు. ఈ తరుణంలో ధర్మలింగేశ్వరస్వామి దీక్ష చేసే వారికి కనపడతారని, అనంతరం దీక్షను విరమిస్తారని, తదుపరి వారికి సంతాన ప్రాప్తి కూడా కలుగుతుందనే నమ్మకం ప్రజల్లో ఉంది. ఈప్రాంతా నికి రాకపోకలు సాగించేందుకు సరైన రహదారి లేదు. పాలకులు, అధికారులు దృష్టిపెట్టి ఈ బౌద్ధారామాలను పరిరక్షించి అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.



అనుగ్రహభాషణం చేస్తున్న స్వామీజీ విరజానంద.. హాజరైన కేంద్ర మంత్రి శ్రీనివాసవర్మ , ఎమ్మెల్యే అంజిబాబు

సంపదే కాదు.. సంస్కారమూ అందించాలి

విరజానంద స్వామీజీ.. భీమవరంలో హిందూ వన విహార్

భీమవరం టౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ప్రతీ ఒక్కరూ సంపద సృష్టి స్తున్నారు..కానీ తమవారికి సంస్కారం మాత్రం అందించలేకపోతున్నారని కడప జిల్లా అచలానంద ఆశ్రమం తోటపల్లి బ్రహ్మంగారిపీఠం స్వామీజీ విరజా నంద స్వామిజీ అన్నారు. కార్తీకమాసం సందర్భంగా ప్రకృతి ఆశ్రమంలో హిందూ వనవిహార్ పేరుతో నిర్వహించిన కార్తీక వన సమారాధనలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్తీక వన సమారాధనలు మన ఐక్యత, శక్తి తెలియచె య్యటానికి, మన సంస్కృతీ, సంప్రదాయాలు కనుమరుగు కాకుండా ఉండేం దుకు దోహదపడతాయని తెలిపారు. మన పిల్లలకు సంపదతో పాటు సంస్కారం కూడా అందించాల్సిన అవసరం ఉందన్నారు. నేడు మహిళలకు రక్షణ లేకుండాపోయిందన్నారు. మహిళా రక్షణకు ప్రతీ ఒక్కరూ కంకణం కట్టు కోవాలన్నారు. ఇప్పుడు చాలామంది అనేక రకాల మాలధారణలు చేస్తున్నారు. ఆ సమయంలో వంటి నిండా విభూతి , బొట్లు పెట్టుకుంటున్నారు.. ఇది చాలా మంచిదే..కానీ మాల తీసివేసిన తరువాత ఎంతమంది నుదుటన బొట్టుపెట్టు కుంటున్నారని ప్రశ్నించారు. నుదుటన బొట్టు ధర్మాన్ని రక్షించటం కోసమన్నారు. ఆర్ఎస్ఎస్ సహక్షేత్ర ప్రచారక్ భరత్ కుమార్ మాట్లాడుతూ మన పిల్లలకు మన సంప్రదాయాలు నేర్పించాలన్నారు. ముందుగా కార్తీక దామోదర పూజ నిర్వహించారు. కాటికాపరికి, పాదరక్షలు కుట్టే వ్యక్తి, దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న దళిత అర్చకుడికి సత్కారం చేశారు. వేలాది మంది హిందువుల బంధువులు తరలివచ్చారు. కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, ఎమ్మె ల్యేలు పులపర్తి రామాంజనేయులు,కామినేని శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే మంతెన రామరాజు, విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు వబిలిశెట్టి శ్రీవెంకటేశ్వర్లు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నార్ని తాతాజీ, సుబాష్, కార్యక్రమం కన్వీనర్ మంతెన రామచంద్రరాజు తదితరులు పాల్గొన్నారు.



వన విహార్‌లో కేరళ సంప్రదాయ డప్పులతో నృత్యాలు

చిన వెంకన్నకు సర్వభూపాల వాహనం బహూకరణ



ద్వారకాతిరుమల, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): తణుకుకు చెందిన మల్లె తిరు మల వెంకటరమణ, వరలక్ష్మీదేవి దంపతులు 120 కేజీల టేకు చెక్కతో కూడిన ఇత్తడి సర్వభూపాల వాహనాన్ని ద్వారకాతిరుమల చిన వెంకన్న ఆల యంలో అందజేశారు. దీనిని స్వామివారి సేవలకు వినియోగించాలని దాత కోరి నట్లు ఈవో ఎస్వీ సత్యనా రాయణ మూర్తి తెలిపారు.

మావుళ్ళమ్మ ఆలయం వద్ద సామూహిక కుంకుమార్చనలు



భీమవరం టౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మావుళ్ళమ్మ దేవ స్థానం ఆధ్వర్యంలో ఆదివారం మావు ళ్ళమ్మ దీక్షను స్వీక రించిన 401 మంది మాలదారులచే సామూహిక కుంకుమార్చనలు చేయించారు.ఆలయ ప్రధానార్చకుడు మద్దిరాల మల్లిఖార్జున శర్మ ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజ, అమ్మవారి ఆవాహన, కార్యక్ర మాలు నిర్వహించిన అనంతరం కుంకుమపూజలు చేయించారు.



జారి పోతున్నారు..

దూరం ప్రయాణించాలన్నా, సురక్షితంగా గమ్యం చేరాలన్నా ఎక్కువ శాతం మంది రైలు ప్రయాణానికే ప్రాధాన్యం ఇస్తూంటారు. అయితే కొంతమంది నిర్లక్ష్యం, అజాగ్రత్త కారణంగా రైలు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. దిక్కులేని చావు చస్తున్నారు.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైలు ప్రమాదాల్లో ఈ రెండేళ్లలో 150 మందికి పైగా చని పోయారు.. వీరిలో సగం మందికి పైగా ఆచూకీ తెలియలేదు.. అనాథలుగానే వెళ్లిపోయారు... కాస్త అప్రమత్తంగా ఉంటే జీవితాలు బలికావు..



రైలు ప్రమాదాల్లో మరణిస్తున్న ప్రయాణికులు

- అజాగ్రత్తే ప్రమాదాలకు కారణం
- గత రెండేళ్లలో 150 మందికిపైగా మృతి
- ఆచూకీ తెలియని వారెందరో..
- అనాథలుగానే అంత్యక్రియలు

భీమవరం క్రైం/ ఏలూరు క్రైం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ప్రయాణికులు రద్దీని దృష్టిలో పెట్టుకుని రైల్వే శాఖ రైళ్లను ఏర్పాటు చేస్తున్నప్పటికీ ఇంకా జనరల్ బోగీల్లో ప్రయాణించేవారు ఎక్కువ మంది ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు గాలిలోకి కలిసిపోతున్నాయి. ఎక్కువ మంది వలస కార్మికులు సాధారణంగా జనరల్ బోగీల్లోనే సుదీర్ఘ ప్రయాణం కొనసాగిస్తారు. ఎక్కువశాతం చెన్నై నుంచి అసోం, ఒడిశా, పశ్చిమ బెంగాల్ ఆయా ప్రాంతాల నుంచి చెన్నై, బెంగళూరుకు వలస కార్మికులు ప్రయాణాకలు సాగిస్తుంటారు. సాధారణ ప్రయాణికులు కూడా జనరల్ బోగీల్లోనే ప్రయాణం కొనసాగిస్తూ ఉంటారు. రద్దీ వల్ల కిక్కిరిసిపోయి ఉండడంతో చాలామంది బోగీ తలుపుల వద్ద మెట్లపై కూర్చుంటారు. వేగంగా వెళ్తున్న రైలుకు కొద్దిపాటి కుదుపువచ్చినా.. కూర్చున్నవారికి కునుకుపాటు వచ్చినా జారి పడిపోతున్నారు. క్షణాల్లోనే ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.

ఆచూకీ దొరకని మృతులెందరో

మూడు సంవత్సరాలుగా ఏలూరు రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధి భీమడోలు రైల్వేస్టేషన్ నుంచి గన్నవరం రైల్వేస్టేషన్ వరకూ కేవలం 61 కిలో మీటర్లలో 2022లో 21 మంది రైలు నుంచి జారిపడి మృతి చెందారు. వీరిలో ఇంకా ఆచూకీ తెలియని వారు 17 మంది ఉన్నారు. 2023లో రైలు నుంచి జారిపడి 27 మంది మరణించగా వీరిలో ఆచూకీ తెలియని వారు 19 ఉన్నారు. 2024లో ఇప్పటి వరకూ జారిపడి మృతిచెందినవారు 27 మంది ఉండగా ఆచూకీ తెలియని వారు 12 మంది ఉన్నారు. భీమవరం గవర్న మెంట్ రైల్వే పోలీస్‌స్టేషన్ (జీఆర్‌పి) పరిధిలో 7 ప్రధాన పట్టణాల్లో రైళ్ళ రహదారులు ఉన్నాయి. ఇటు కైకలూరు, నర్సాపురం, నిడదవోలు వరకు రైల్వే పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తుంది. ఈ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2023, 2024 సంవత్సరాల్లో సుమారు ఇప్పటివరకు 80 మంది రైలు ప్రమాదాలు వల్ల మృతి చెందారు.

ప్రమాదాల్లో మృతదేహాలను రైల్వే పోలీసులు ప్రభుత్వాసుపత్రికి తరలించి ఐదు రోజుల పాటు వారి బంధువుల ఆచూకీ కోసం ప్రయత్నిస్తారు. ఆచూకీ లభించని పక్షంలో పోస్టుమార్టం నిర్వహించి వారే అంత్యక్రియలు నిర్వహించి అక్కడ రికార్డులలో నమోదు చేయిస్తారు. మృతుని కడసారి ధరించిన దుస్తులు భద్రపరుస్తారు. మృతదేహం ఫోటోలను తీసి ఫైల్‌లో ఉంచుతారు.



తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



రైల్వే భద్రత నిబంధనల ప్రకారం ప్రయాణికులు బోగీ లోపలే ఉండాలి. మెట్ల ప్రదేశంలో ఉండకూడదు. రైలు పూర్తిగా ఆగిన తరువాతే దిగాలి. ఒక వేళ తాము దిగవలసిన స్టేషన్ దిగలేకపోతే తరువాత ఆ రైలు ఆగే స్టేషన్‌లో దిగాలి.. ప్రమాదాల్లో మృతి చెందినవారి ఆచూకీ కోసం అన్ని పోలీస్ స్టేషన్లకు వారి ఫోటోలతో సమా చారం పంపిస్తాం. ఆచూకీ తెలియనప్పుడు అంత్యక్రియలు నిర్వహించి అందుకు సంబం . ధించిన కేసు ఫైల్‌లో ఫోటోలు భద్రపరుస్తాం.

సైమన్, ఎస్ఐ, ఏలూరు రైల్వేస్టేషన్

ఈ జాగ్రత్తలు పాటించాలి

- రైలు ప్రయాణంలో కొందరు బాత్‌రూమ్‌కు వెళ్ళే సమయంలో రెండు పక్కల ఉన్న తలుపుల వద్ద జాగ్రత్తగా వెళ్ళాలి. రైలు కుదుపుల వల్ల జారిపడే ప్రమాదం ఉంది. అలాగే వాష్ బేసిన్ల వద్ద కూడా అప్రమత్తంగా ఉండాలి.
- చాలా మంది సరదా కోసం, రైలు డోర్‌ల వద్ద ఉన్న మెట్లపై కూర్చొంటారు.. ఆ సమయంలో కుదుపు వస్తే అదుపు తప్పి కింద పడిపోయే ప్రమాదం ఉంది.
- రైలు కదులుతున్నప్పుడు ఎక్కడం గాని, దిగడం గాని చెయ్యకూడదు. రైలు పూర్తిగా ఆయా స్టేష న్లలో ఆగిన తరువాతే ఎక్కడం, దిగడం చెయ్యాలి.
- ఎక్కువగా గ్రామాల్లో ఉన్నవారు ఉదయాన్నే కూలి పనులు, సొంత పనులు నిమిత్తం రైలు వస్తుందని చూడకుండా పట్టాలు దాటుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. వారు జాగ్రత్తలు పాటిం చాలి. పట్టాల సమీపంలో పశువులను మేపుతూ ఉంటారు. రైలు వచ్చే సమయంలో జాగ్రత్తగా చూసుకోవాలి.
- రైల్వేగేటు వేసినప్పుడు గేటు కింద నుంచి వెళ్ళిపో వాలని చూస్తూంటారు. ఆ సమయాల్లో రైళ్ళను కూడా పసిగట్టరు. రైలు గేటు వేసినప్పుడు రైలు వెళ్ళాక గేటు తీసిన తర్వాతే వెళ్లాలి.
- రైల్వేస్టేషన్‌లలో చాలామంది త్వరగా ప్లాట్‌ఫామ్ నుంచి మరొక ప్లాట్‌ఫామ్‌పైకి వెళ్ళాలని పట్టాలు దాటుతూ ఉంటారు. అది చాలా ప్రమాదం. రైల్వే శాఖ ఏర్పాటు చేసిన ఫుట్‌పాత్ బ్రిడ్జిలనే వినియో గించాలి.

అప్రమత్తతో ప్రమాదాలు దూరం

రైళ్ళలో ప్రయాణంచేవారు , రైలు పట్టాలు దాటుతున్నవారు జాగ్రత్తలు పాటించాలి.



అప్రమత్తంగా వ్యవహరించాలి. కొందరు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్ల ప్రాణాలు కోల్పోతు న్నారు. రైలు ప్రమాదాలపై ఎప్పటి కప్పుడు అవగాహన కల్పిస్తున్నాం. రైల్వేస్టేషన్‌లలో మైక్‌ల ద్వారా రైలులో ప్రయాణించేవారు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనేదానిపై ప్రచారం చేస్తూన్నాం. అప్రమత్తంగా ఉండడం వల్ల ప్రమాదం జరగకుండా చూడవచ్చు.

రమణ, రైల్వే ఎస్ఐ, భీమవరం

ఈ ఏడాది ప్రమాదాల్లో కొన్ని..

- ఈ ఏడాది జనవరిలో నర్సాపురానికి చెందిన బుడ్డిగ శ్రీదేవి అనే మహిళ పాలకొల్లు - భీమ వరం స్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతి చెందింది. దీంతో ఆ కుటుం బంలో విషాదం నెలకొంది. ఇదే నెలలో భీమ వరం మండలం కొత్తపూసలమర్రు గ్రామానికి చెందిన బస్వాని శ్రీనివాస్ ఉండి - ఆకివీడు రైల్వే స్టేషన్‌ల మధ్యలో పట్టాలు దాటుతుం డగా రైలు ఢీకొని మృతి చెందాడు.
- ఫిబ్రవరిలో భీమవరానికి చెందిన గంటా శ్రీనివాసరావు అనే వ్యక్తి భీమవరం టౌన్ రైల్వే స్టేషన్ దగ్గర పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతి చెందారు.
- ఏప్రిల్ నెలలో జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి భీమవరం టౌన్ రైల్వేస్టేషన్‌లో రైలు నుంచి జారిపడి మృతి చెందాడు.
- మే నెలలో కాళ్ళ గ్రామానికి చెందిన గుర్రం లక్ష్మీ అనే మహిళ కైకలూరు రైల్వేస్టేషన్‌లో కంగారుగా రైలు దిగుతూ రైలు కింద పడి మృతి చెందింది.
- జూలైలో నిడదవోలు శెట్టిపేటకు చెందిన చావల నాగేశ్వరరావు అనే వ్యక్తి నిడదవోలు - కాల్దరి మధ్య రైలు నుంచి జారి పడి మృతి చెందాడు.

క్రైమ్ కార్నర్

హత్యాయత్నం కేసు నమోదు

పెదపాడు, నవంబరు 17 : పెదపాడు మండలం వసంతవాడలో ఓ వ్యక్తిపై గొడ్డలితో దాడి చేసి కాలిపై నరికిన ఘటనలో హత్యాయత్నం కేసు నమోదు చేశామని పెదపాడు ఎస్ఐ కట్టా శారద సతీశ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాలివి.. గ్రామానికి చెందిన పులవర్తి శ్రీనివాస్ వద్ద అదే గ్రామానికి చెందిన తట్టుకూరి కాసులు కూలి పనులు చేస్తూ ఉంటాడు తాగుడుకు అలవాటు పడిన కాసులు కుటుంబసభ్యులు ఎవరూ లేకపోవడంతో ఒంటరిగా జీవనం సాగిస్తున్నాడు. ఈనెల 16న శ్రీనివాస్‌ను కాసులు డబ్బులు అడగడంతో తరువాత ఇస్తానని చెప్పగా, ఆదివారం ఉదయం వసంతవాడ మసీదు సెంటర్‌లో కూర్చొని వున్న శ్రీనివాస్‌పై గొడ్డలితో దాడి చేసి కాలిపై బలంగా నరికాడు. తీవ్రంగా గాయపడిన శ్రీనివాస్‌ను మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి తమ్ముడు పులవర్తి రవికుమార్ ఫిర్యాదు మేరకు హత్యాయత్నం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

శుభకార్యానికి వెళ్లొచ్చేసరికి ఇంటిని దోచేశారు..

2 కాసుల బంగారం, రూ.30 వేల నగదు

కొయ్యలగూడెం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి):కొయ్యలగూడెం పట్టణంలో షిరిడీ సాయిబాబా ఆలయం వద్ద బొమ్మా వరప్రసాద్ ఇంటిలో శనివారం రాత్రి చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలివి.. వరప్రసాద్ కుటుంబసభ్యులు శుభకార్యానికి బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి ఆదివారం ఉదయం ఇంటికి వచ్చే సరికి నగలు, డబ్బు తస్కరించారని ఫిర్యాదు చేశారు. ఇంటి ప్రధాన ద్వారానికి ఉన్న తాళాలు పగులకొట్టి దొంగలు లోనికి చొరబడ్డారు. బీరువాలోని రూ.30 వేల నగదు, రెండు కాసుల బంగారు దిద్దులు అపహరించారని ఫిర్యాదు చేయడంతో ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఆటోమొబైల్ వ్యాపారి ఆత్మహత్య

ఏలూరు క్రైం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఆటోమొబైల్ వ్యాపారి ఏలూరులోని రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్ప డ్డాడు.తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం వినాయకపురానికి చెందిన గొల్లా సద్గుణరావు (34) బీటెక్ చదివాడు. అతనికి భార్య రెండేళ్ళ కుమారుడు, 20 రోజుల కుమార్తె ఉన్నారు. తన గ్రామంలోని ఆటోమొబైల్ వ్యాపారం నిర్వహిస్తున్నాడు. వ్యాపారంలో నష్టం రావడం, అప్పుల పాలైపోవడంతో వాటిని తీర్చే మార్గం కానరాక ఈనెల 16వ తేదీ రాత్రి ఏలూరు నగరానికి వచ్చి ఏలూరు మార్కెట్‌యార్డు సమీపంలోని రైలుపట్టాలపై ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సమాచారం ఆదివారం ఉదయం రైల్వే ఎస్ఐ సైమన్‌కు అందడంతో సంఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించాడు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రి మార్చురీకి తరలించారు. మృతుని వద్ద లభించిన ఆధారాలను బట్టి వారి కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు.

పంట బోదెలో పడి రజక వృత్తిదారుడి మృతి



ఆచంట, నవంబరు 17 (ఆంధ్ర జ్యోతి) : మద్యం మత్తులో పంట బోదెలో పడి రజక వృత్తిదారుడు మృతి చెందిన ఘటన ఆదివారం ఉదయం కొడమంచిలిలో జరి గింది. కొడమంచిలి సంత మార్కెట్‌లో నివాసం ఉంటున్న రజక వృత్తి దారుడు బండారు నాగేశ్వర రావు (48) శనివారం రాత్రి మద్యం తాగి కొడమంచిలిలో ఆర్అండ్‌బీ రహదారి పక్కన పంట బోదెలో పడి మృతి చెందాడు. ఆదివారం ఉదయం స్థానికులు మృతదేహాన్ని చూసి బంధు వులకు సమాచారం అందించారు. ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు. మద్యానికి బానిసై ప్రాణాలు పోవడంతో ఆ కుటుంబం రోడ్డున పడింది. మృతదేహం వద్ద కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

ఉంగుటూరు, నవంబరు 17: జాతీయ రహదారిపై కైకరం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదానికి గురైన మహబూబ్ నగర్ జిల్లా మాధవపురం గ్రామస్థుడు కమ్ములపల్లి లింగయ్య ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. చేబ్రోలు పోలీసుల కథనం ప్రకారం మహబూబ్‌నగర్ జిల్లా మాధవపురం గ్రామానికి చెందిన కమ్ములపల్లి లింగయ్య (70) అనే వ్యక్తి ఇంటి నుంచి అలిగి వచ్చి నాలుగు రోజుల నుంచి కైకరం గ్రామంలో ఉంటు న్నాడు. ఇదిలా ఉండగా శుక్రవారం సాయంత్రం లింగయ్య రోడ్డు దాటు తుండగా పూళ్ల వైపు వెళుతున్న ఆటో ఢీకొంది. దీంతో అతని కాలుకు తీవ్ర గాయం కాగా చికిత్స నిమిత్తం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. పరిస్థితి విషమించడంతో శనివారం మృతి చెందాడని అతని భార్య ఐలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు చేబ్రోలు ఎస్ఐ ఎం.సూర్య భగవాన్ తెలిపారు.

విద్యుత్ స్తంభం దిమ్మను ఢీకొని ఒకరి మృతి



కాకినాడ క్రైం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కాకినాడలో ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఎలక్ట్రిక్ పోల్ దిమ్మను ఢీకొని ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పశ్చిమగోదా వరి జిల్లా పోడూరుకు చెందిన బెల్లాని సుదర్శన్ (40) వివాహితుడు. భార్యతో విడాకులు కావడంతో మూడేళ్లుగా కాకినాడ జగన్నాథపురం ఫూటీ సెంటర్‌లోని తన అమ్మమ్మ ఇంటివద్ద ఉంటూ ప్రైవేట్ ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం బయటకు వెళ్తొస్తానని ఇంటివద్ద చెప్పి బైక్‌పై బయలుదేరాడు. ఎన్‌టీఆర్ వారధిపై నుంచి వార్పు రోడ్డు వైపు తిరుగుతుం డగా అదుపు తప్పి వంతెన ప్లాట్‌ఫాంపైన ఉన్న ఎలక్ట్రిక్ పోల్ దిమ్మను బలంగా ఢీకొట్టాడు. దీంతో అతను తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడు. వన్‌టౌన్ సీఐ నాగదుర్గారావు సంఘటనా స్థలికి చేరుకుని మృత దేహాన్ని పరిశీలించారు. పోస్ట్‌మార్టం నిమిత్తం జీజీహెచ్ మార్చురీకి తరలిం చారు. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హెడ్ కానిస్టేబుల్‌పై పోక్సో కేసు

నరసాపురం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): పోడూరు స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తూ సెలవుపై ఉన్న మానేపల్లి సింగ్‌పై ఆదివారం రాత్రి పోక్సో కేసు నమోదు చేశారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం రాత్రి నరసాపురంలో ఓ ఇంటిలోకి వెళ్లి హెడ్ కానిస్టేబుల్ సింగ్ ఒంటిరిగా ఉన్న బాలిక చేయి పట్టుకుని అసభ్యంగా ప్రవర్తించాడు. దీంతో బాలిక కాని స్టేబుల్ నుంచి తప్పించుకొని విషయాన్ని బంధువులకు చెప్పింది. హెడ్ కానిస్టేబుల్‌ను నిలదీయగా వారిపై దౌర్జన్యం చేసి దూషణకు దిగాడు. దీంతో నరసాపురం టౌన్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయగా టౌన్ ఎస్సై జయలక్ష్మి విచారించి కేసు నమోదు చేసినట్లు సీఐ చెప్పారు.

మద్యం బాటిల్స్ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

ఏలూరు క్రైం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఏలూరు త్రిటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సత్రంపాడు సెంటర్ వద్ద దెందులూరు మండలం కొవ్వలి గ్రామానికి చెందిన ప్రసాద్ అనే వ్యక్తి ఆదివారం రాత్రి మద్యం విక్రయిస్తున్నట్లుగా త్రిటౌన్ సీఐ కోటేశ్వరరావుకు సమాచారం అందింది. దీంతో తన సిబ్బందితో దాడిచేసి 20 మద్యం బాటిల్‌ను స్వాధీనం చేసుకుని అతడిని అరెస్టు చేశారు.

విద్యుత్ షాక్‌తో యువకుడి మృతి

ముసునూరు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): గోపవరం గ్రామానికి చెందిన గుర్రం రమేష్ (21) విద్యుత్ షాక్‌కు గురై శనివారం రాత్రి మృతి చెందాడు. గ్రామంలో ఉన్న ఆయిల్ బంక్‌లో పనిచేస్తున్న నూజివీడు మండలం పోతిరెడ్డిపల్లిలో ఉన్న అమ్మమ్మ ఇంటికి శనివారం ఉదయం వెళ్లి రాత్రి సమయంలో సీలింగ్ ఫ్యాన్ బిగిస్తుం డగా ప్రమాదవశాత్తు షాక్‌కు గురయ్యాడు. బంధువులు రమష్‌ను చికిత్స నిమిత్తం నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆదివారం రమేష్ మృతదేహానికి పోలీసులు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. టీడీపీ యువనేత ఉప్పలపాటి గణేష్ రమేష్, వడ్లపట్ల మురళీ, సాయిల అనిల్, చిలకంటి శేషు మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేలను అందజేశారు. ఇటీవల రమేష్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందగా, చిన్నపాటి ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్న కుమారుడు హఠాత్తుగా మృతి చెందడంతో తల్లి, భార్య కన్నీరుమున్నీరయ్యారు.

ఆరుగురు జూదరుల అరెస్ట్

ఆగిరిపల్లి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కనసానపల్లి గ్రామంలో పేకాట స్థావరంపై ఆగిరిపల్లి ఎస్ఐ శుభశేఖర్ సిబ్బందితో దాడి చేసి పేకాట నిర్వహించే ఆరుగురిని అదుపులోకి తీసుకుని రూ. 10,500 స్వాధీనం చేసుకున్నారు. మండలంలో కోడిపందేలు, పేకాట నిర్వహించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అసాంఘిక కార్య క్రమాల సమాచారాన్ని 112కు సమాచారం అందించాలని కోరారు. వారిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.



విజేతలకు మహుమతులు అందిస్తున్న మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు తదితరులు

ముగిసిన కాస్మో క్లబ్ టెన్నిస్ పోటీలు

పాలకొల్లు అర్బన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): క్రీడలే కాకుండా సామా జిక, వైద్య, విద్యా రంగాల్లో కాస్మో క్లబ్ అందించే సేవలు అభినందనీయమని మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. కాస్మో క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో నిర్వహించిన సీహెచ్ బుద్దావతరం సీనియర్ ర్యాంకింగ్ టెన్నిస్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమంలో మంత్రి నిమ్మల ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఇటువంటి క్రీడా పోటీలు నిర్వహిస్తున్న క్లబ్ సభ్యులను అభినందించారు.కాస్మో క్లబ్ ప్రెసిడెంట్ గొట్టు ముక్కల గాంధీ భగవాన్ రాజు, వైస్‌ప్రెసిడెంట్ ఆర్ సత్యనారాయణ రాజు, కార్యదర్శి సోమరాజు, గోపాల కృష్ణంరాజు, రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.



బహుమతి అందుకుంటున్న విద్యార్థులు

బ్యాండ్ పోటీలలో పెదతాడేపల్లి గురుకుల పాఠశాలకు ప్రథమస్థానం

తాడేపల్లిగూడెం అర్బన్, నవంబరు 17 : దక్షిణ భారత రాష్ట్ర అంతర గురుకుల పాఠశాల జోనల్ లెవిల్ బ్యాండ్ పోటీలలో పెదతాడేపల్లి డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థులు ప్రథమస్థానం సాధిం చారని ప్రిన్సిపాల్ భీమడోలు రాజారావు తెలిపారు. కర్ణాటక రాష్ట్రంలోని ధావనగిరిలో ఈ పోటీలు జరిగాయన్నారు. కర్ణాటక మంత్రి మల్లికార్జున్, ఎంపీ డాక్టర్ ప్రభామల్లికార్జున్, ఎంఎల్‌ఏ డీఎస్ అర్జున్, సమగ్రశిక్ష ఎస్‌పీడీ కుర్మారావు చేతుల మీదుగా బహుమతులు అందుకున్నారు.న్యూఢిల్లీలో జరిగే 2025 రిపబ్లిక్‌డే సాంస్కృతిక కార్యక్రమాలలో ఈ టీం పాల్గొంటుందన్నారు.



రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు వట్లూరు గురుకుల విద్యార్థినులు

పెదపాడు, నవంబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఈనెల 14 నుంచి 17వ తేదీ వరకు పోలసానిపల్లిలో జరిగిన ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థల జోనల్ లెవల్ ఆటల పోటీల్లో పెదపాడు మండలం వట్లూరు డాక్టరు బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినులు కబడ్డీ పోటీల్లో మొదటిస్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థల అడిషనల్ సెక్రటరీ సునీల్ రాజ్‌కుమార్ చేతుల మీదుగా బహుమతి అందుకున్నట్టు వట్లూరు గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ దాసరి మేరీ ఝాన్సీరాణి తెలిపారు. విద్యార్థినులను ప్రత్యేకంగా అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయురాలు టి.సునీలకుమారి, జి.భవానీ తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే రామ్మూర్తి నాయుడు మృతి తీరనిలోటు



రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బడేటి చంటి

ఏలూరు టూ టౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు నాయుడు సోదరుడు మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు మృతి రాష్ట్రానికి తీరనిలోటని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి ఎమ్మెల్యే చంటి నివాళులర్పించారు. ఆయన ఆత్మకు శాంతికలగాలని ఆ కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. చోడే వెంకటరత్నం, బెల్లంకొండ కిశోర్, రెడ్డి నాగరాజు, ఎల్‌వీ.రాజశేఖర్, బొద్దాని శ్రీనివాస్, దాకారపు రాజేశ్వరరావు పాల్గొన్నారు

● చింతలపూడి : పట్టణంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద మాజీ ఎమ్మెల్యే నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి మండల, పట్టణ టీడీపీ నేతలు నివాళులర్పించారు. మండల పార్టీ అధ్యక్షులు ఎం.వెంకట్రామయ్య, మాజీ సర్పంచ్ సీహెచ్ ధర్మరాజు, ఎ.శ్రీనివాసరావు, బి.నాగభూషణం, టి.అప్పారావు, టి.రామారావు, కంభం రమేష్, తాటి మణీంద్ర సింహ, పలువురు పాల్గొని మాట్లాడారు..

ఆక్రమణల తొలగింపు

ఉంగుటూరు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : నారాయణపురం-గణపవరం ఆర్ అండ్ బీ రహదారి ఆక్రమణలను మండల సర్వేయర్ విశ్వనాధ్ ఆధ్వర్యంలో స్థానికులు స్వచ్ఛందంగా ఆదివారం ఆక్రమణలను తొలగించారు.

బూత్ కమిటీల కార్యశాల

ఉంగుటూరు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : గ్రామంలో సంస్థాగత నిర్మాణం కార్యశాల సమావేశం ఆదివారం మహిళా మోర్చా జిల్లా కన్వీనర్ ఎ.శోభారాణి ఇంటివద్ద జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ ఎస్. మాలతీరాణి, రిటర్నింగు అధికారి కె.సోమేశ్వరరావు, ఎస్.సత్యనారాయణ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

ఏలూరు టూ టౌన్, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): నగరపాలక సంస్థ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు ఎల్.కృష్ణారావు డిమాండ్ చేశారు. ఆదివారం సీఐటీ యూ కార్యాలయంలో కార్మికుల సమావేశం జాన్‌బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవాధ్యక్షులు సోమయ్య మాట్లాడుతూ విజయవాడ వరదల్లో సేవలందించిన పారిశుధ్య కార్మికులకు రెండుజతల యూనిఫాం, కుట్టి కూలీలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. చనిపోయిన ఉద్యోగుల వారసులకు ఉద్యోగం ఇవ్వాలని, కుటుంబానికి రెండు లక్షలు ఎక్స్‌గ్రేషి యా ఇవ్వాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేసి పనిభారం తగ్గించాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 20న మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఏసురత్నం, ప్రవీన్, చిననాగరాజు, జార్జ్, వెంకటేశ్వరరావు, దుర్గారావు, మరియన్న, రాము, కాళిదాసు, తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు



టీడీపీ సభ్యత్వం నమోదు చేస్తున్న నాయకులు

కొయ్యలగూడెం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు ముమ్మరంగా జరుగుతున్నాయని టీడీపీ సీనియర్ నాయకులు ఎం.వెంకయ్యనాయుడు తెలిపారు. రేపల్లెవాడలో ఆదివారం టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. పట్టణ టీడీపీ అధ్యక్షుడు జె.రామకృష్ణ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రాట్నాలమ్మకు ప్రత్యేక పూజలు

పెదవేగి, నవంబరు 17(ఆంధ్రజ్యోతి) : రాట్నాలకుంట రాట్నాలమ్మకి ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని, పూజలు చేశారు. అమ్మవారికి పాలపొంగలి నైవేద్యం సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. పూజా టికెట్ల విక్రయాల ద్వారా రూ.15,680లు, లడ్డూ ప్రసాదాల విక్రయాల ద్వారా రూ.13,275లు, ఫోటో విక్రయాల ద్వారా రూ.2605లు ఆదాయం వచ్చిందని ఈవో ఎస్.సతీష్ కుమార్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి భక్తులు రూ.15,257లు విరాళాలు అందించారన్నారు.

ముగిసిన బాట గంగానమ్మ ఆలయ వార్షికోత్సవాలు

టి.నరసాపురం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బొర్రంపాలెంలో రెండురోజుల పాటు నిర్వహించిన బాట గంగానమ్మ ఆలయ వార్షికోత్సవాలు ఆదివారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారికి భక్తులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సుమారు 5 వేల మంది భక్తులకు అన్న సమారాధన జరిగింది. పలు గ్రామాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో సత్యదేవుని వ్రతాలు

ఏలూరు కార్పొరేషన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : స్థానిక దక్షిణపువీధిలోని ముత్యమ్మ అమ్మవారి ఆలయం వద్ద ఆదివారం 50 కుటుంబాలు రమా సహిత సత్యనారాయణ వ్రతాలను నోచుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, పారాయణలు నిర్వహించారు. భక్తులతో ఆలయ ప్రాంతం కిటకిటలాడింది.

లైన్‌మన్‌ను నియమించండి

చింతలపూడి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మండలంలోని మేజర్ పంచాయతీ అయిన ప్రగడవరంలో విద్యుత్ వినియోగదారుల ఇబ్బందు లను తొలగించడానికి లైన్‌మెన్‌ను నియమించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ గ్రామంలో 14 శివారు గ్రామాలున్నాయి. జనాభా రెండు వేల వరకు ఉంటుంది. శివారులోని పోసుకుమాడులో లోవోల్టేజ్‌తో నెలల తరబడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. శంకుచక్రపురం సబ్ స్టేషన్ నుంచి విద్యుత్ సరఫరా అవుతుంది. ఈ స్టేషన్‌పై ఒత్తిడి పెరగడంతో ఇళ్లకు, వ్యవసాయానికి సరఫరా అయ్యే విద్యుత్‌కు తరచూ అంతరాయం కలుగుతుంది. ఈ పంచాయతీకి ఇప్పటికే రెండు సబ్‌స్టేషన్లు ఉన్నాయి. ఈ గ్రామానికి సబ్‌స్టేషన్ మంజూరైనా గత ప్రభుత్వంలో నిర్మాణ పనులు జరగక ఇబ్బందులు తలెత్తుతున్నాయి, విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్‌కు గ్రామస్తులు విజ్ఞాపన చేయగా మూడు నెలల్లో నిర్మిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇప్పుడు ఉన్న లైన్‌మెన్ కూడా బదిలీ అవ్వడంతో ఇబ్బందులు ఎదురవుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు.

చెత్త తొలగించరూ..



నారాయణపురం వంతెన వద్ద పేరుకు పోయిన చెత్త

ఉంగుటూరు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని నారాయణపురం వంతెన వద్ద చెత్తా చెదారంతో అధ్వానం ఉంది. నారాయణపురం వంతెన సమీపంలో జరుగుతున్న పండ్ల వ్యాపారాలు, హోటళ్లలో మిగిలిన వ్యర్థాలను ఏలూరు ప్రధాన కాల్వలో వేయడంతో నీరు కలుషితమవుతుంది. ఇదిలా ఉండగా వంతెన సమీపంలో వ్యాపారులు చెత్తను గుట్టలుగా పోయడంతో ఇక్కడ పరిస్థితి దారుణంగా ఉంది. దుర్వాసన భరించలేకపోతున్నామని, పంచాయతీ సిబ్బంది తక్షణం స్పందించి శుభ్ర పరచాలని స్వచ్ఛ భారత్‌ను పాటించాలని స్థానికులు కోరుతున్నారు

నేడు జంగారెడ్డిగూడేనికి శ్రీవారి ధర్మ ప్రచార రథం



ద్వారకాతిరుమల, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): శ్రీవారి ధర్మప్రచార రథం సోమవారం ఉదయం ద్వారకాతిరుమల, జంగారెడ్డిగూడెం మండలంలో పర్యటించనుంది. ధర్మప్రచారంలో భాగంగా ఈ వాహనం ఉదయం 8 గంటలకు ద్వారకాతిరుమలలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ధర్మప్రచారం, అనంతరం ప్రసాద వితరణ జరిపి తరువాత జంగారెడ్డిగూడెం మండలానికి పయనమవుతుందని ఈవో మూర్తి తెలిపారు. అక్కడ ఎనిమిది గ్రామాల్లో పర్యటిస్తుందని వివరించారు.

సీపీఎం పట్టణ మహాసభలు

జంగారెడ్డిగూడెం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): స్థానిక 9వ వార్డులోని భానుమూర్తి నిలయం వద్ద సీపీఎం పట్టణ మహాసభలు ఆదివారం జరిగాయి. ముందుగా సీపీఎం సీనియర్ నాయకులు ఎ.రామచంద్రం పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు డీఎన్‌వీడీ ప్రసాద్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై సీపీఎం తీవ్ర పోరాటాలు చేస్తోందన్నారు. మరో సభ్యుడు జీవీఎల్ నరసింహారావు మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు కావడం లేదన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి, ఎస్‌కే సుభాషిణి, యు.సత్యనారాయణ, సూర్యారావు, గోపి, మాణిక్యాలరావు, ఎం.జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

పేదలకు మూడు సెంట్ల స్థలం ఇవ్వాలి



చాటపర్రులో అర్జీలు తీసుకుంటున్న నాయకులు

టి.నరసాపురం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): గ్రామ సచివాలయాల వద్ద సోమవారం జరిగే ఆందోళనను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం (బీకేఎంయు) ఏలూరు జిల్లా కార్యదర్శి కె.వసంతరావు పిలుపునిచ్చారు. టి.నరసాపురంలో సంఘ నాయకులతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ సీపీఐ, బీకేఎంయు ఆధ్వర్యంలో గ్రామ సచివాలయాల వద్ద ఇళ్ల పట్టాల కోసం వ్యక్తిగత అర్జీలు సమర్పించనున్నట్లు ఆయన తెలిపారు. పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు లేని వారు తమ వ్యక్తిగత అర్జీలతో ఆందోళనలో పాల్గొన్నాలన్నారు. టి.నరసాపురం మండల వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి టి.జయరాజు, పి.సత్యం, బి.రమణయ్య, బి.వెంకటేశ్వరరావు, జి.లక్ష్మి, సరమ్మ, ఓబేలు తదితరులు పాల్గొన్నారు.

● ఏలూరు రూరల్ : ఇంటిస్థలం లేని పేదలకు గ్రామాల్లో మూడుసెంట్ల స్థలం, ఇంటి నిర్మాణానికి, రూ.5 లక్షలు ఆర్థిక సహాయం ప్రభుత్వం అందించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం, సీపీఐ ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని, లబ్ధిదారుల అర్జీలను సోమవారం గ్రామ సచివాలయాల్లో గ్రామ కార్యదర్శులకు అందచేయనున్నట్లు బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు బి.వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం ఏలూరు రూరల్ మండలం చాటపర్రు గ్రామంలో గీతకాలనీ గట్టుమీద, చంద్రబాబునాయుడు కాలనీ, యాదవనగర్‌లో ఇళ్ల స్థలాలు లేని పేదలతో అర్జీలు రాయించారు. ఏలూరు రూరల్ మండల కార్యదర్శి పి.పెంటయ్య, యు.ప్రభాకర్, ఎ.యోహాను, కె.నాగరాజు పాల్గొన్నారు.

మబ్బులతో రైతుల్లో గుబులు

ఉంగుటూరు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలో ఆదివారం మబ్బులతో కూడిన వాతావరణం కలిగి ఉండడంతో రైతులు తమ ధాన్యాన్ని ఒబ్బిడి చేసుకునే పనిలో తలమునకలయ్యారు. మండలంలో సార్వా పంట 23 వేల హెక్టార్లు ఉండగా ప్రస్తుతం 13,500 ఎకరాలలో మాసూళ్ళు చేపట్టారు. వాతావ రణంలో మార్పులతో బరకాలకు డిమాండ్ పెరిగింది. ఇటువంటి పరిస్థితుల్లో పచ్చి ధాన్యంను తక్కువ ధరకు అమ్ముకుంటున్నారు. దీనిపై మండల వ్యవసా యాధికారి ప్రవీణ్ మాట్లాడుతూ వాతావరణ పచ్చి ధాన్యాన్ని విక్రయించకుండా ఆరబెడితే మంచి ధర వస్తుందన్నారు.

ఉత్సాహంగా ప్రీమియర్ లీగ్ వాలీబాల్ పోటీలు



ఏలూరు రూరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): స్థానిక సురేష్‌చంద్ర బహుగుణ హోలీస్కూల్లో ఈషా సంస్థ ఆధ్వర్యంలో సౌత్‌ఇండియా స్థాయి బారీ గ్రామీణ క్రీడాఉత్సవంలో భాగంగా రెండురోజుల పాటు రూరల్ ప్రీమియర్‌లీగ్ వాలీబాల్ పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. 24 జట్లు పాల్గొన్నాయి. ఆదివారం ఫైనల్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో చింతలపూడి సుప్రీమ్ స్ట్రైకర్స్ ప్రథమస్థానం సాధించింది. కొప్పాకగూడెం అంబేద్కర్ జట్టు నిలిచింది. తాడినాడ మూడోస్థానం, టినరసాపురం, చిన్నికృష్ణాటీమ్ 4వ స్థానంలో నిలిచింది. ముగింపు కార్యక్రమానికి జిల్లా క్రీడాభివృద్ధికారి సంస్థఅధికారి బి.శ్రీనివాసరావు పాల్గొని విజేతలకు ట్రోఫీని, బహుమత ులు అందజేశారు.

జిల్లా మహిళల హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక



ఎంపికైన బాస్కెట్ బాల్ జట్టు

ఏలూరు రూరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): స్థానిక కస్తూరిబా మున్సిపల్ గరల్స్ హైస్కూల్లో ఆదివారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా 10వ సీనియర్ అంతర్ జిల్లాల బాస్కెట్ బాల్ మహిళల ఎంపిక పోటీలు నిర్వహించారు. 43 మంది క్రీడాకారిణిలు హాజరయ్యారు. ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేశారు.

ఎంపికైన వారు వీరే: బి.లీలావతి, బి.భవానీదేవి, ఏ.టాలీఅనిత, జి.నాగదేవి, ఆర్.మహతి, టి.జ్యోతి, టి.వినయ్‌శ్రీ, టి.లక్ష్మిప్రవల్లిక, పి.జయశ్రీ, నిఖిలారెడ్డి, ఎ.రుత్విక, జి.పూజిత, స్టాండ్‌బైగా జి.సాయిసుధ, ఏ.పూర్ణచంద్రిక, యామిని, సిహెచ్ ఝాన్సీలను ఎంపిక చేసినట్లు అధ్యక్షుడు కృష్ణారెడ్డి తెలిపారు. వీరంతా డిసెంబర్ 6వ తేదీ నుండి 9వ తేదీ వరకు మార్టేరులోని ఎస్‌వీజీ జడ్పీ హైస్కూల్లో జరిగే సీనియర్, అంతర్ జిల్లాల బాస్కెట్‌బాల్ పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తారని సెక్రటరి జి.శ్రీనివాసరావు, ట్రెజరర్ కె.మురళీకృష్ణ తెలిపారు.

క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌ను కలిసిన జనసేన నాయకులు



ఏలూరు రూరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌గా ఎన్నికైన కనకరాజు సూరిని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, దెందులూరు నియోజకవర్గం ఇన్‌చార్జి జీవీ లక్ష్మి, ఏలూరు ఎంపీపీ, జనసేన నాయకులు పి.శ్రీనివాసరాజు తదితరులు ఆదివారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువా కప్పి సత్కరించారు. ఆదినుంచి జనసేన పారీ బలోపేతానికి కనకరాజుసూరి విశేషంగా కృషి చేశారు. ఈ క్రమంలో ఇటీవల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్‌గా ఆయనను కూటమి ప్రభుత్వం నియమించింది. ఆయనను కలిసిన వారిలో నాగరాజు, చందు ఉన్నారు.

వన సమారాధనలతో బంధాలు గట్టిపడతాయి



డిప్యూటీ స్పీకర్ రఘురామను, ఎమ్మెల్యే పత్సమట్లను సత్కరిస్తున్న నిర్వాహకులు



బడేటి చంటిని సన్మానిస్తున్న బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులు

పెదవేగి, నవంబరు 17(ఆంధ్రజ్యోతి) : వన సమారాధనలతో బంధాలు గట్టిపడతాయని ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చం టి) అన్నారు. ఏలూరు బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెదవేగి మండలం జానంపేటలో కార్తీక వన సమారాధన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన బడేటి చంటిని అసోసి యేషన్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ముం దుగా ఉసిరి చెట్టుకి పూజలు చేసి, శ్రీరమా సత్య నారాయణస్వామి వ్రతం ఆచరించారు. బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు టి.మధు సూదనరావు, కార్యదర్శి నంగులూరి సత్యనారాయణ, గౌరవాధ్యక్షుడు పి.రామారావు, బ్రహ్మయ్య, డి.రాజు, కె.దామోదరరావు, కె.మల్లిఖార్జునరావు పాల్గొన్నారు.

● ఉంగుటూరు : రాజమహేంద్రవరంలో ఆదివారం జరిగిన క్షత్రియ సేవా సమితి కార్తీక వన సమారాధనలో ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామకృష్ణరాజును సత్కరించారు.

● పోలవరం : నూతనగూడెం రామాలయం వద్ద ఆదివారం కార్తీక వన సమారాధన నిర్వహించారు. ఆలయ ఆవరణలో ఉన్న ఉసిరి చెట్టుకి పూజలు చేశారు. సుమారు రెండు వేల మంది భక్తులు పాల్గొన్నట్లు నిర్వాహకులు తెలిపారు.

● చింతలపూడి : ఆర్యవైశ్యులు ఐక్యంగా ఉండాలని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు కె.శ్రీనివాసరావు అన్నారు. చింతలపూడిలో ఆర్యవైశ్య సంఘం ఏర్పాటు చేసిన కార్తీక వన సమారాధన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఉదయం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాల్లో దంపతులు పాల్గొని పూజలు జరిపారు. సంఘం ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. సంఘం అధ్యక్షులు వి.శేఖర్, కె.వరప్రసాద్ శ్రీనివాసరావును సన్మానించారు.

జోనల్ స్పోర్ట్స్ మీట్ విజేత జంగారెడ్డిగూడెం



ఓవరాల్ చాంపియన్‌షిప్ అందుకుంటున్న జంగారెడ్డిగూడెం గురుకుల పాఠశాల విద్యార్థినులు

భీమడోలు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : పోలసానపల్లి బిఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో నిర్వహించిన జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో ఓవరాల్ చాంపియన్‌షిప్ విజేతగా జంగారెడ్డిగూడెం గురుకుల పాఠ శాల విద్యార్థినులు నిలిచారు. మూడు రోజుల పాటు జరిగిన పోటీల్లో మూడు జిల్లాల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. ఓవరాల్ చాంపియన్ షిప్‌లో జంగారెడ్డిగూడెం క్రీడాకారులకు రూ.పది వేల నగదు బహుమతి తోపాటు క్రీడా కప్పు అందజేశారు. అలాగే ఓవరాల్ చాంపియన్‌షిప్ రెండో స్థానంలో పోలసానపల్లి గురుకుల పాఠశాల విద్యార్థులు నిలిచారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గురుకుల పాఠశాల సొసైటీ నుంచి అడిషనల్ సెక్రటరీ సునీల్ కుమార్, సమన్వయ అధికారి ఎం.భారతి హాజరయ్యారు. ప్రిన్సిపాల్ వీవీ రమణ, వివిధ సాంఘిక సంక్షేమ పాఠశాలల ప్రిన్సిపాల్, పీఈటీలు పాల్గొన్నారు. స్కూల్ గేమ్స్ విభాగంలో కబడ్డీ విజేతగా వట్లూరు, రన్నర్‌గా బల్లిపర్రు, వాలీబాల్ విన్నర్‌గా పి.వెంకటాపురం, రన్నర్‌గా పోలసానపల్లి, ఖోఖోలో ద్వారకాతిరుమల, పోలసానపల్లి విజేత, రన్నర్స్‌గా నిలిచారు. త్రోబాల్‌లో పోలసానపల్లి ముత్తళ్ళ, చెస్ పోటీల్లో ముమ్మిడివరం, ద్వారకాతిరుమల, కేరమ్స్‌లో తుని, పిఠాపురం, స్పోర్ట్స్ ఛాంపియన్స్ జంగారెడ్డిగూడెం, ఆల్‌రౌండర్ స్పోర్ట్స్ చాంపియన్ షిప్ జంగారెడ్డిగూడెం నిలిచింది. కాలేజీ గేమ్స్ విభాగంలో కబడ్డీ గోపాలపురం, కుంటముక్కల, వాలీబాల్‌లో పి.వెంకటాపురం, గోపాలపురం, ఖోఖోలో ఏలేశ్వరం, పోల సానపల్లి, త్రో బాల్‌లో పోలసానపల్లి, జంగారెడ్డిగూడెం, చెస్‌లో వీరపనే నివారిగూడెం, పి.వెంకటాపురం, కేరమ్స్‌లో వీరపనేనిగూడెం, ముమ్మిడి వరం, స్పోర్ట్స్ ఛాంపియన్ విజేత ముత్తళ్ళ, వ్యక్తిగత చాంపియన్‌షిప్ లావణ్య తుని, ఆల్‌రౌండ్ స్పోర్ట్స్ చాంపియన్‌షిప్‌ను గోపాలపురం అందుకుందని రెండో ప్లేసులో పోలసానపల్లి నిలిచినట్లు ప్రిన్సిపాల్ రమణ తెలిపారు.

బడ్జెట్‌లో రూ.110 కోట్లు కేటాయింపు హర్షణీయం

పోలవరం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : గిరిజనాభివృద్ధికి బడ్జెట్‌లో రూ.110 కోట్లు కేటాయించడం హర్షనీయమని ఏపీ ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు అన్నారు. ఆయన నివాసం వద్ద ఆదివారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ గిరిజన యువత ఉపాధి అవకాశాలు మెరుగు పరచడానికి సీఎం చంద్రబాబు నిధులు కేటాయించడంపై కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధి కల్పనలకు యూనిట్ల స్థాపన సంబంధిత విధి విధానాలపై త్వరలో విజయవాడలో సమావే శం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. టీడీపీ మండల అధ్యక్షులు బి.కృష్ణ, ఉపాధ్యక్షులు ఎన్.రా ంబాబు, నాయకులు జి.రాంబాబు, ఎస్.ప్రళయ మూర్తి, ఇ.సత్యనారాయణ, వినోద్, ఎం.కొండ, ఎ.రాజా, వెంకటాచలం, డి.బాబూరావు పాల్గొన్నారు.

హమాలీలకు ఉపాధి భద్రత చట్టం చేయాలి



సమావేశంలో నినాదాలు చేస్తున్న నాయకులు

ఏలూరు రూరల్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): హమాలీ కార్మికులకు ఉపాధి, భద్రతతో కూడిన చట్టం చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.పోలారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన జనరల్ బాడీ సమావేశంలో మార్కెట్‌యార్డు వర్కింగ్ అధ్యక్షుడిగా రెడ్డిఅప్పల నాయుడు, కోశాధికారిగా మీసాల రమణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. అలాగే ఆదివారం ఇఫ్-2 అనుబంధ మార్కెట్ యార్డు హమాలీ వర్కర్స్ యూనియన్ సంయుక్త కార్యదర్శి ఎన్నిక యార్డు ప్రాంగణంలో నిర్వహించారు. యర్రా శ్రీనివాసరావు గెలుపొందినట్లు యు.వెంకటేశ్వరరావు ప్రకటించారు. ఈ సందర్భంగా రాష్ట్రప్రధాన కార్యదర్శి పోలారి, రాష్ట్ర సహాయ కార్యదర్శి యు.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో మోదీ సర్కార్, కార్మికుల పై పెనుదాడులు చేస్తున్న నేపధ్యంలో కార్మికులు ఐఖ్యంగా తమ హక్కులు కోసం సంఘటిత ఉద్యమాన్ని చేయాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. హమాలీ కార్మికులు హక్కుల రక్షణ కోసం యూనియన్ బలోపేతానికి కృషిచేయాలని సూచించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు, ఇఫ్-2 సభ్యులు జి.రాంబాబు, ఎం.అప్పారావు, బి.వీరినాయుడు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అభయ మహిళా రక్షణ దళంపై అవగాహన



వస్త్ర దుకాణాలలో అవగాహన కల్పిస్తున్న ఎస్‌ఐ కాంతిప్రియ

ఏలూరు క్రైం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మహిళలు, యువతులు, బాలికలకు భద్రత కల్పించేందుకు వారిని సురక్షితంగా ఉంచేందుకు అభయ మహిళా రక్షణ దళం కృషి చేస్తుంది. దీనిలో భాగంగానే జిల్లా ఎస్పీ ప్రతాప్ శివకిశోర్, ఏలూరు డీఎస్పీ శ్రావణ్‌కుమార్ ఆదేశాల మేరకు మహిళా పోలీస్ స్టేషన్ సీఐ సుబ్బారావు ఆధ్వర్యంలో ఎస్ఐ కాంతిప్రియ, అభయ మహిళా రక్షణ దళం పోలీసు సిబ్బంది ఆదివారం నగరంలో విస్తృతంగా పర్యటించారు. బస్టాండ్‌లు, రైల్వే స్టేషన్‌లు, వస్త్రదుకాణాలు, షాపింగ్‌మాల్స్‌లో మహిళలతో మాట్లాడారు. అభయ మహిళా రక్షణ దళం చేపట్టే భద్రతా పరమైన చర్యలు గూర్చి వారికి అవగాహన కల్పించారు. ఏదైనా సమస్య వచ్చినా, ఎవరైనా ఈవ్‌టీజింగ్‌కు పాల్పడినా, టోల్ ఫ్రీ నెంబర్ 112, వాట్సప్ నెంబర్ 9550351100కు ఫోన్ చేస్తే పదే పది నిముషాల్లో మహిళా రక్షణ దళం ఘటనా స్థలానికి చేరుకుని రక్షణ కల్పిస్తుందని నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటుందని పోలీసులు మహిళలకు అవగాహన కల్పించారు.

రోడ్లకు మరమ్మతులు

పోలవరం నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలో ఆదివారం ఆర్‌అండ్‌బీ అధికారుల ఆధ్వర్యంలో రోడ్ల మరమ్మతుల చేపట్టారు. స్టేట్ బ్యాంకు నుంచి కచేరి వరకూ రోడ్లపై ఉన్న భారీ గోతులను కంకరు రాళ్ళు వేసి పూడ్చారు. స్టేట్ బ్యాంకు నుంచి కచేరి వై.జంక్షన్ వరకూ ప్రస్తుతం రూ.9 లక్షలతో రోడ్ల మరమ్మతుల చేస్తున్నట్లు డీఈ సిహెచ్.హరికృష్ణ తెలిపారు.

112 మందికి కంటి పరీక్షలు



ఏలూరు కార్పొరేషన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అగ్రహారంలోని గీతాభవనం వద్ద ఆదివారం లయన్స్ నాయకులు ఎం.రామారావు ఏర్పాటు చేసిన ఉచిత నేత్రవైద్య శిబిరంలో వేమగిరికి చెందిన పరమానంద నేత్ర వైద్యశాల నిపుణులు 112 మందికి కంటి పరీక్షలు చేశారు. 14 మందికి శస్త్ర చికిత్సలు అవసరమని గుర్తించారు. దృష్టి లోపం ఉన్నవారికి రాయితీపై 32 మందికి కళ్ళ జోళ్ళు అందచేశారు. స్థానిక ప్రతినిధులు సీహెచ్ వెంకట్రామయ్య, పి. శ్రీనివా సరావు, పండరీనాథ్, అజయ్, రామారావు పాల్గొన్నారు.

స్పటిక లింగ ప్రతిష్ఠ

ఏలూరు కార్పొరేషన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): దేవాదాయ శాఖ ఆధ్వర్యంలోని పోస్టల్ కాలనీలో గల నాగదేవత ఆలయ ప్రాంగణంలో ఆదివారం స్పటిక లింగ ప్రతిష్ఠా మహోత్సవం నిర్వహించారు. అభిషేకాలు, అర్చనలు, గోక్షీరాభిషేకం నిర్వహించారు. జనసేన జిల్లా అధికార ప్రతినిధి రెడ్డి అప్పల నాయుడు స్పటికలింగానికి అభిషేకం చేసి పూజలు నిర్వహించారు. భక్తులు స్పటిక లింగాన్ని దర్శించుకున్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ఏలూరు టూ టౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు స్వీకరి ంచారు, వరి సమస్యలు తెలుసుకుని పరిష్కారా నికి కృషి చేస్తానని అన్నారు. సమస్యలుంటే నేరుగా ఏ సమయంలోనైనా తన వద్దకు రావచ్చు న్నారు. 24గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటాన న్నారు. ఎం.పార్థ సారధి పాల్గొన్నారు.

పేకాట రాయుళ్ల అరెస్టు

లింగపాలెం, నవంబరు17 (ఆంధ్రజ్యోతి): బాధరాలలో పేకాట స్థావరాలపై దాడి చేసి ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, రూ.5,100 నగదు స్వాధీనం చేసుకున్నామని ఎస్ఐ కె.వెంకన్న తెలిపారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవీంద్ర, ఎస్ఐ వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

కోడిపందెం శిబిరంపై దాడి

ఏలూరు క్రైం, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ఏలూరు రూరల్ మండలం జాలిపూడిలో ఆదివారం కోడిపందేలు ఆడుతున్నారని ఏలూరు రూరల్ ఎస్ఐ సీహెచ్‌డీ ప్రసాద్‌కు సమాచారం అందడంతో తన సిబ్బందితో దాడి చేశారు. నలుగురు వ్యక్తులను అరెస్టు చేశారు. రూ.2,300 లు, ఒక కోడి పుంజును స్వాధీనం చేసుకున్నారు.

విద్యార్థి దశ ఎంతో ముఖ్యమైనది

గ్రంథాలయ వారోత్సవాలలో పలువురు ప్రముఖులు



లింగపాలెంలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు

ఏలూరు టూ టౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): విద్యార్థి దశ ఎంతో ప్రాముఖ్యమైందని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి ఎం.శేఖర్‌బాబు అన్నారు. జిల్లా శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ఆదివారం జరిగాయి. ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం రాజయోగిని సిస్టర్ టీకే లావణ్య, హిమబిందు, దేవి ఆధ్వర్యంలో మెమోరి మేనేజ్‌మెంట్ బ్రేయిన్ ఎక్సర్‌సైజ్ అంశంపై విద్యార్థులకు ఆధ్యాత్మిక శిక్షణ ఇచ్చారు. డిప్యూటీ లైబ్రేరియన్ నారాయణరావు, అసిస్టెంట్ లైబ్రేరియన్ సందీప్‌కుమార్ పాల్గొన్నారు. మహిళా గ్రంథాలయంలో 4, 5 తరగతి విద్యార్థులకు దశరధి, సుమతి, వేమనశతకం పద్యాల పోటీ నిర్వహించారు. పుస్తకపఠనం చేయించారు. వై.మాధవి, ఈశ్వరి, వై.సుశీల, హిమచలేశ్వరి, గ్రంథపాలకురాలు వై.శ్రీదేవి పాల్గొన్నారు.

● పెదవేగి : స్థానిక శాఖా గ్రంథాలయంలో జరుగుతున్న 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం చెస్ పోటీలు నిర్వహించారు. పరిశీలకునిగా పెదవేగి సొసైటీ విశ్రాంత కార్యదర్శి వి.చింతయ్య హాజరయ్యారు. గ్రంథపాలకుడు టి.అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

● పెదపాడు : సామాజిక, ఆర్థిక, సంస్కృతి సంప్రదాయాల ఔన్నత్యాన్ని చాటి చెప్పిన కవులు, రచయితల గురించి విద్యార్థులు తెలుసుకోవాలని పెదపాడు శాఖా గ్రంథాలయాధికారి డి.జాన్‌బాబు తెలిపారు. స్థానిక శాఖా గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు ప్రముఖ కవులు, రచయితల గురించి అవగాహన కల్పించారు. అనంతరం 8, 9వ తరగతి విద్యార్థులకు డిజిటల్ గ్రంథాలయాలు-వాటి ప్రాముఖ్యతపై వకృత్వ పోటీలు నిర్వహించారు.

● భీమడోలు : పూళ్ళ శాఖా గ్రంథాలయంలో గురజాడ అప్పారావు, కందుకూరి వీరేశలింగం పంతులు గురించి విద్యార్థులకు అవగాహన గ్రంథపాలకుడు ప్రభాకర్ పాల్గొన్నారు. భీమడోలు శాఖా గ్రంథాలయంలో గ్రంథపాలకుడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారోత్సవాలు జరిగాయి. చైర్మన్ టి.ఉమామహేశ్వరరావు అధ్యక్షతన కవి పండితులు, విద్యావేత్త, పండితులు చుండూరి సీతారామ ప్రకాష్, తెలుగు పండితులు సాయిరామ్, తదితరులు వివిధ కవుల పద్యాలను వివరించారు. మండే సుధాకర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

● లింగపాలెం : గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా ధర్మాజీగూడెం శాఖ గ్రంథాలయంలో విద్యార్థులకు కవి సమ్మేళనాలు, రచయితల సందేశాలు, సెమినారు, క్విజ్ పోటీలు నిర్వహించారు. తెలుగు పడితుడు డీజే రవిచంద్రన్, గ్రంథాలయ అధికారిణి సిహెచ్ వెంకటరమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్యవతమ్మకు కన్నీటి వీడ్కోలు

కామవరపుకోట, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : జీలకర్రగూడెం జమీందార్ రాజారాఘవరాజు సుబ్బరాజు సతీమణి సత్యవతమ్మ శుక్రవారం మృతిచెందిన సంగతి తెలిసిందే. సత్యవతమ్మ కుమారులు వెంకట్రాజు, గంగరాజు, వీర రామకృష్ణంరాజు, యర్రంరాజు, వెంకట రామకృష్ణంరాజు, నల్లనారాయణరాజు అంతిమ సంస్కారం నిర్వహించారు. కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు సత్యవతమ్మకు ఘన వీడ్కోలు పలికారు.

సంతాపం

ఏలూరు కార్పొరేషన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి):ప్రముఖ వైద్యులు, జిల్లా ప్రభుత్వాస్ప పత్రి మాజీ సూపరింటెండెంట్ డాక్టర్ రావి గోపాలకృష్ణయ్య సతీమణి పద్మకుమారి మృతికి సీపీఎం సంతాపాన్ని ప్రకటించింది. జిల్లా కార్యదర్శి ఎ.రవి, పళ్ళెం కిషోర్, బి.బలరాం,తదితరులు పాల్గొన్నారు.

జారి పోతున్నారు



దూరం ప్రయాణించాలన్నా, సురక్షితంగా గమ్యం చేరాలన్నా ఎక్కువశాతం మంది రైలు ప్రయాణానికే ప్రాధాన్యం ఇస్తుంటారు. అయితే కొంతమంది నిర్లక్ష్యం, అజాగ్రత్త కారణంగా రైలు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నారు. దిక్కులేని చావు చస్తున్నారు.. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా రైలు ప్రమాదాల్లో ఈ రెండేళ్లలో 150 మందికి పైగా చని పోయారు.. వీరిలో సగం మందికి పైగా ఆచూకీ తెలియలేదు.. అనాథలుగానే వెళ్లిపోయారు... కాస్త అప్రమత్తంగా ఉంటే జీవితాలు బలికావు..

రైలు నుంచి జారి మరణిస్తున్న ప్రయాణికులు

- అజాగ్రత్తే ప్రమాదాలకు కారణం
- గత రెండేళ్లలో 150 మందికిపైగా మృతి
- ఆచూకీ తెలియని వారెందరో..
- అనాథలుగానే అంత్యక్రియలు

భీమవరం క్రైం/ ఏలూరు క్రైం నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : ప్రయాణికులు రద్దీని దృష్టిలో పెట్టుకుని రైల్వే శాఖ రైళ్లను ఏర్పాటు చేస్తున్నప్పటికీ ఇంకా జనరల్ బోగీల్లో ప్రయాణించేవారు ఎక్కువ మంది ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు గాలిలోకి కలిసిపోతున్నాయి. ఎక్కువ మంది వలస కార్మికులు సాధారణంగా జనరల్ బోగీల్లోనే సుదీర్ఘ ప్రయాణం కొనసాగిస్తారు. ఎక్కువశాతం చెన్నై నుంచి అస్సోం, ఒడిశా, పశ్చిమ బెంగాల్ ఆయా ప్రాంతాల నుంచి చెన్నై, బెంగళూరుకు వలస కార్మికులు ప్రయాణాలు సాగిస్తుంటారు. సాధారణ ప్రయాణికులు కూడా జనరల్ బోగీల్లోనే ప్రయాణం కొనసాగిస్తూ ఉంటారు. రద్దీ వల్ల కిక్కిరిసిపోయి ఉండడంతో చాలామంది బోగీ తలుపుల వద్ద మెట్లపై కూర్చుంటారు. వేగంగా వెళ్తున్న రైలుకు కొద్దిపాటి కుదుపువచ్చినా.. కూర్చున్నవారికి కునుకుపాటు వచ్చినా జారి పడిపోతున్నారు. క్షణాల్లోనే ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.

ఆచూకీ దొరకని మృతులెందరో

మూడు సంవత్సరాలుగా ఏలూరు రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధి భీమడోలు రైల్వేస్టేషన్ నుంచి గన్నవరం రైల్వేస్టేషన్ వరకూ కేవలం 61 కిలోమీటర్లలో 2022లో 21 మంది రైలు నుంచి జారిపడి మృతి చెందారు. వీరిలో ఇంకా ఆచూకీ తెలి యని వారు 17 మంది ఉన్నారు. 2023లో రైలు నుంచి జారిపడి 27 మంది మరణించగా వీరిలో ఆచూకీ తెలియని వారు 19 ఉన్నారు. 2024లో ఇప్పటి వరకూ జారిపడి మృతిచెందినవారు 27 మంది ఉండగా ఆచూకీ తెలియని వారు 12 మంది ఉన్నారు. భీమవరం గవర్నమెంట్ రైల్వే పోలీస్‌స్టేషన్ (జీఆర్‌పి) పరిధిలో 7 ప్రధాన పట్టణాల్లో రైళ్ళ రహదారులు ఉన్నాయి. ఇటు కైకలూరు, నర్సాపురం, నిడదవోలు వరకు రైల్వే పోలీస్‌స్టేషన్ పరిధిలోకి వస్తుంది. ఈ పోలీస్‌స్టేషన్ పరిధిలో 2023, 2024 సంవత్సరాల్లో సుమారు ఇప్పటివరకు 80 మంది రైలు ప్రమాదాలు వల్ల మృతి చెందారు.

ప్రమాదాల్లో మృతదేహాలను రైల్వే పోలీసులు ప్రభుత్వాసుపత్రికి తరలించి ఐదు రోజుల పాటు వారి బంధువుల ఆచూకీ కోసం ప్రయత్నిస్తారు. ఆచూకీ లభించని పక్షంలో పోస్టుమార్టం నిర్వహించి వారే అంత్యక్రియలు నిర్వహించి అక్కడ రికార్డులలో నమోదు చేయిస్తారు. మృతుని కడసారి ధరించిన దుస్తులు భద్రపరుస్తారు. మృతదేహం ఫోటోలను తీసి ఫైల్‌లో ఉంచుతారు.

ఈ జాగ్రత్తలు పాటించాలి

- రైలు ప్రయాణంలో కొందరు బాత్‌రూమ్‌కు వెళ్ళే సమయంలో రెండు పక్కల ఉన్న తలుపుల వద్ద జాగ్రత్తగా వెళ్ళాలి. రైలు కుదుపుల వల్ల జారిపడే ప్రమాదం ఉంది.
- చాలా మంది సరదా కోసం, రైలు డోర్‌ల వద్ద ఉన్న మెట్లపై కూర్చొంటారు.. ఆ సమయంలో కుదుపు వస్తే అదుపు తప్పి కింద పడిపోయే ప్రమాదం ఉంది.
- రైలు కదులుతున్నప్పుడు ఎక్కడం గాని, దిగడం గాని చెయ్యకూడదు. రైలు పూర్తిగా ఆయా స్టేషన్లలో ఆగిన తరువాతే ఎక్కడం, దిగడం చెయ్యాలి.
- ఎక్కువగా గ్రామాల్లో ఉన్నవారు ఉదయాన్నే కూలి పనులు, సొంత పనులు నిమిత్తం రైలు వస్తుందని చూడకుండా పట్టాలు దాటుతూ ప్రమాదాల బారిన పడుతున్నారు. వారు జాగ్రత్తలు పాటించాలి. పట్టాల సమీపంలో పశువులను మేపుతూ ఉంటారు. రైలు వచ్చే సమయంలో జాగ్రత్తగా చూసుకోవాలి.
- రైల్వేగేటు వేసినప్పుడు గేటు కింద నుంచి వెళ్ళిపోవాలని చూస్తూంటారు. ఆ సమయాల్లో రైళ్ళను కూడా పసిగట్టరు. రైలు గేటు వేసినప్పుడు రైలు వెళ్ళాక గేటు తీసిన తర్వాతే వెళ్లాలి.

ఈ ఏడాది ప్రమాదాల్లో కొన్ని..

- ఈ ఏడాది జనవరిలో నర్సాపురానికి చెందిన బుడ్డిగ శ్రీదేవి అనే మహిళ పాలకొల్లు - భీమవరం స్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతి చెందింది. దీంతో ఆ కుటుంబంలో విషాదం నెలకొంది. ఇదే నెలలో భీమవరం మండలం కొత్తపూసలమర్రు గ్రామానికి చెందిన బస్వాని శ్రీనివాస్ ఉండి - ఆకివీడు రైల్వే స్టేషన్‌ల మధ్యలో పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతి చెందాడు.
- ఫిబ్రవరిలో భీమవరానికి చెందిన గంటా శ్రీనివాసరావు అనే వ్యక్తి భీమవరం టౌన్ రైల్వేస్టేషన్ దగ్గర పట్టాలు దాటుతుండగా రైలు ఢీకొని మృతి చెందారు.
- మే నెలలో కాళ్ళ గ్రామానికి చెందిన గుర్రం లక్ష్మీ అనే మహిళ కైకలూరు రైల్వేస్టేషన్‌లో కంగారుగా రైలు దిగుతూ రైలు కింద పడి మృతి చెందింది.
- జూలైలో నిడదవోలు శెట్టిపేటకు చెందిన చావల నాగేశ్వరరావు అనే వ్యక్తి నిడదవోలు - కాల్దరి మధ్య రైలు నుంచి జారి పడి మృతి చెందాడు.


చిన వెంకన్నకు సర్వభూపాల వాహనం బహూకరణ



ద్వారకాతిరుమల, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): తణుకుకు చెందిన మల్లె తిరు మల వెంకటరమణ, వరలక్ష్మీదేవి దంపతులు 120 కేజీల టేకు చెక్కతో కూడిన ఇత్తడి సర్వభూపాల వాహనాన్ని ద్వారకాతిరుమల చిన వెంకన్న ఆలయంలో అందజేశారు. దీనిని స్వామివారి సేవలకు వినియోగించాలని దాత కోరినట్లు ఈవో ఎన్వీ సత్యన్నారాయణమూర్తి తెలిపారు.

బౌద్ధారామాలను పరిరక్షించాలి

జీలకర్రగూడెంలో నేడు గట్టు తీర్థం



గట్టుపైగల బౌద్ధ ఆరామాలు.. పాలరాతితో నిర్మించిన బౌద్ధ స్తూపం

కామవరపుకోట, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : బౌద్ధ చరిత్రకు ఆనవాళ్లుగా ఉన్న బౌద్ధారామాలను పరిరక్షించకపోతే భవిష్యత్తులో అవి కాలగర్భంలో కలిసిపోయే ప్రమాదం ఉందని పర్యాటకులు, పరిశోధకులు పేర్కొంటున్నారు. కామవరపుకోట మండలం జీలకర్రగూడెం వద్ద ఉన్న బౌద్ధారామాలను అభి వృద్ధి చేస్తే ఆ ప్రాంతమంతా పర్యాటక కేంద్రంగా మారుతుందని, తద్వారా జిల్లా అభివృద్ధికి దోహదపడుతుందని పలువురు పేర్కొంటున్నారు. పచ్చని చెట్లు, కొండపై ఏక శిలా నిర్మితమైన ధర్మలింగేశ్వరస్వామి పెద్ద బౌద్ధలింగం, పర్యాటకులను ఆకట్టుకుంటాయి. బౌద్ధుల చైత్యాలు, గుహలు, ప్రాచీన కట్టడాలు, పాలరాతి బౌద్ధ స్థూపాలు ఉన్నాయి. ధర్మలింగేశ్వరస్వామి ఆలయం వద్ద ఈ కార్తీకమాసంలో ప్రతీ సోమవారం మహిళలు దీక్ష చేస్తే సంతాన ప్రాప్తి కలుగుతుందనే నమ్మకం ప్రజల్లో నెలకొంది. దీంతో కార్తీకమాసంలోని సోమవారం ధర్మలింగేశ్వర స్వామి సన్నిధిలో మహిళలు తలార చన్నీటి స్నానం సాష్టాంగ ప్రణామాలు చేస్తారు. ఈ తరుణంలో ధర్మలింగేశ్వరస్వామి దీక్ష చేసే వారికి కనపడతారని, అనంతరం దీక్షను విరమిస్తారని, తదుపరి వారికి సంతాన ప్రాప్తి కూడా కలుగుతుందనే నమ్మకం ప్రజల్లో ఉంది. ఈప్రాంతానికి రాకపోకలు సాగించేందుకు సరైన రహదారి లేదు. పాలకులు, అధికారులు దృష్టిపెట్టి ఈ బౌద్ధారామాలను పరిరక్షించి అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.

బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగితే చర్యలు : సీఐ

నూజివీడుటౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): బహిరంగ పదేశాల్లో మద్యం సేవిస్తే కఠిన చర్యలు తప్పవని పట్టణ సీఐ సత్యశ్రీనివాస్ హెచ్చరించారు. పట్టణంలో శనివారం రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సందర్భంగా బహిరంగ ప్రదేశాల్లో మద్యం తాగుతున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు.

గుంతల రోడ్లకు మోక్షం

- మరమ్మతులకు భారీగా నిధులు
- కైకలూరు నియోజక వర్గానికి రూ. 26.52 కోట్లు



కైకలూరు మండలం రాచపట్నంలో రహదారిపై గుంతలను పూడుస్తున్న దృశ్యం

కైకలూరు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యం చేసిన రహదారులకు మరమ్మతు పనులను చేపట్టాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. మిషన్ ఫర్ పాట్‌హోల్ ఫ్రీ రోడ్స్ పథకం కింద ఆర్‌అండ్‌బీ రోడ్లపై పూడ్చివేసేందుకు తొలి దశగా కైకలూరు నియోజకవర్గానికి రూ.26.52 కోట్లు నిధులను ప్రభుత్వం కేటాయించింది. వైసీపీ ప్రభుత్వంలో రహదారుల నిర్వహణ, అభివృద్ధి పూర్తిగా నిర్లక్ష్యానికి గురైంది. గత ఐదేళ్ల కాలంలో రోడ్లపై పడిన గుంతలను కూడా పూడ్చలేని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం కైకలూరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలలోని సుమారు 220 కిలోమీటర్ల రోడ్ల మరమ్మతులకు రూ.26.52 కోట్లు నిధులు మంజూరు చేసింది. ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ ఎక్కడిక్కడే రోడ్ల దుస్థితిపై ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్ళి నిధులను మంజూరు చేయించారు. అనేక గ్రామాల్లో ఇప్పటికే ఆర్‌అండ్‌బీ రహదారుల మరమ్మతు పనులను చేపట్టారు. ఆటపాక నుంచి అగ్రహారం మీదుగా వరహాపట్నం వెళ్లే రహదారిని, కైకలూరు నుంచి కలిదిండి రహదారి మరమ్మతు పనులను నిర్వహిస్తున్నారు. మరో నెల రోజుల్లో మరమ్మతు పనులు పూర్తి చేస్తామని ఆర్‌అండ్‌బీ డీఈఈ అనిల్‌కుమార్ తెలిపారు.

కొడాలి వినోద్, విజయ్‌కు టీడీపీ శాశ్వత సభ్యత్వం



మంత్రి లోకేశ్‌తో టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న కొడాలి వినోద్, విజయ్

ముదినేపల్లి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వాలను కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గంలో ఇద్దరు నాయకులు తీసుకున్నారు. చిగురుకోట గ్రామానికి చెందిన ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొడాలి వినోద్, పార్టీ నాయకుడు కొడాలి విజయ్ కుమార్ ఒక్కొక్కరు రూ.లక్ష సభ్యత్వ రుసుము చెల్లించి పార్టీ శాశ్వత సభ్యత్వాన్ని ఆదివారం నమోదు చేయించుకున్నారు. పార్టీ పట్ల ఉన్న విధేయతతో పాటు పార్టీ సంక్షేమ నిధికి ఉపకరిస్తున్నందనే తాము రూ.లక్ష చొప్పు చెల్లించి శాశ్వత సభ్యత్వం తీసుకున్నట్లు వారు తెలిపారు.

ఐదేళ్లలో 'పోలవరం, చింతలపూడి ఎత్తిపోతల' పూర్తి



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ పుట్టా మహేష్

నూజివీడు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్ట్, ఉమ్మడి ఉభయ గోదావరి, కృష్ణా జిల్లాల వరదాయని, చింతలపూడి ఎత్తిపోతల పథకం నిర్మాణాన్ని రానున్న ఐదేళ్లలో కూటమి ప్రభుత్వం పూర్తి చేస్తుందని ఎంపీ పుట్టా మహేష్‌కుమార్ యాదవ్ తెలిపారు. నూజివీడు సమీపంలోని మామిడితోటలో ఆదివారం జరిగిన కమ్మవారి వనసమారాధన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన ప్రసంగించారు. ఈ రెండు ప్రాజెక్టులు పూర్తి చేయడం కోసం తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. ప్రాజెక్టు నిర్మాణానికి ఇప్పటికే కేంద్రప్రభుత్వం నిధులు విడుదల చేయగా, డిసెంబరు నుంచి పనులు ప్రారంభం అవుతాయన్నారు. ఈ ప్రాంతంలో అత్యధికంగా మామిడిసాగు చేస్తున్న నేపథ్యంలో త్వరలో రైతులతో సమావేశం నిర్వహించి, వారి సమస్యలు తెలుసుకుని, సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తానన్నారు. తొలుత దివంగత నారా రామ్మూర్తి నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళీ, తెలుగుదేశం నాయకులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణ, కాపా శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'కేఆర్‌ఎంబీ' కార్యాలయం విజయవాడలో ఏర్పాటు చేయాలి

గత వైసీపీ ప్రభుత్వం చట్టవిరుద్ధంగా కృష్ణా బేసిన్ దాటి విశాఖపట్నంలో కృష్ణానది యాజమాన్య బోర్డు (కేఆర్‌ఎంబీ) ఏర్పాటు చేయాలనే నిర్ణయాన్ని కూటమి ప్రభుత్వం పునఃసమీక్షించి విజయవాడలో ఏర్పాటు చేయాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్‌కుమార్‌కు సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడైన ఆళ్ల వెంకటగోపాలకృష్ణ కోరారు. ఈ మేరకు ఆదివారం నూజివీడులో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేసిన ఆయనకు వినతి పత్రం అందజేశారు.



కైకలూరు కవి సమ్మేళనంలో పాల్గొన్న సాహిత్య మిత్రులు, ఉపాధ్యాయులు

గ్రంథాలయాలను కాపాడుకోవాలి

కైకలూరు, నవంబరు17 (ఆంధ్రజ్యోతి): విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సాహితీమిత్రుల ప్రధాన కార్యదర్శి చింతపల్లి వెంకటనారాయణ అన్నారు. గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా కైకలూరు గ్రంథాలయంలో కవి సమ్మేళనాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో చిట్టి పార్వతీశం, జయరాం నాయుడు, గోల్కొండ సముద్రుడు, దండే బెనర్జీ, గ్రంథా లయ అధికారి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

● ముదినేపల్లి, గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆదివారం ముదినేపల్లి, గురజ శాఖ గ్రంథాలయాల్లో గ్రంథాలయాధికారిణిలు ఎం.శ్రీదేవి, ఝాన్సీరాణి ఆధ్వర్యంలో విద్యార్థులకు వక్తృత్వ పోటీలు జరిగాయి. 6,7 తరగతుల విద్యార్థులకు మాతృభాష ప్రాముఖ్యత, 9, 10 తరగతుల విద్యార్థులకు సాంకేతికత వరమా-శాపమా? అనే అంశాలపై వక్తృత్వ పోటీలను నిర్వహించారు. ముదినేపల్లిలోని పలు పాఠశాలల విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు.

● కలిదిండి : గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా కలిదిండి గ్రంథాలయంలో ఆదివారం విద్యార్థులకు కవితల పోటీలు నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు వారోత్సవాల ముగింపు సభలో బహుమతులు ప్రదానం చేస్తామని గ్రంథాలయాధికారి జె.రమేష్ బాబు తెలిపారు. సాహితీ మిత్రులు పాల్గొన్నారు.

●ముసునూరు : గోపవరం, ముసునూరు శాఖ గ్రంథాలయాల్లో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుగుతున్నాయి. నాలుగో రోజు ఆదివారం గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేసిన ప్రముఖులపై సెమినార్ నిర్వహించారు. సీనియర్, జూనియర్ విభాగా ల్లో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు.



పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాల సంఘం నాయకులు

24న మాలల ఆత్మ గౌరవ సభ విజయవంతం చేయాలి

చాట్రాయి,నవంబరు17,(ఆంధ్ర జ్యోతి): మాలల ఆత్మగౌరవ సభ ఈనెల 24న విజయవాడలో నిర్వహిస్తున్నందున నియోజకవర్గంలోని మాలలంతా హాజరు కావాలని రాష్ట్ర నాయకులు నత్తా నాగేశ్వరరావు, మాణిక్యాల రావు పిలుపునిచ్చారు. ఆదివారం చాట్రాయి అంబేడ్కర్ కాలనీలో మాలల ఆత్మీయ సమావేశం ఏర్పాటు నిర్వహించారు. వారు మాట్లాడుతూ మాలలు తమ రిజర్వేషన్‌లలో జరిగే అన్యాయాలపై ఎదురు తిరగాలన్నారు. రాష్ట్రంలో మాలల సత్తా చూపాలన్నారు. నక్కా రాము, బుర్రి రమేష్, గంధం శామ్యేలు, బుర్రి విజయ్, దార్ల వినోద్, విజయరాజు పలువురు మాల సంఘం నేతలు పాల్గొన్నారు.





భోగేశ్వరస్వామికి పూజా సామగ్రి తీసుకెళ్తున్న ఎమ్మెల్యే కామినేని.. గోపవరంలో వనసమారాధన

కాపులంతా ఐక్యంగా రాజకీయాల్లో రాణించాలి

కలిదిండి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): కాపులంతా ఐక్యంగా ఉంటూ రాజకీయాల్లో రాణించాలని ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ అన్నారు. పాతాళ భోగేశ్వరస్వామి ఆలయం వద్ద ఆదివారం కాపు వనసమారాధన నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తాడినాడలో నిర్వహించిన క్షత్రియ వన సమారాధనలో పాల్గొని ప్రసాదం స్వీకరించారు.

'వనసమారాధన అభినందనీయం'

కైకలూరు, నవంబరు17 (ఆంధ్రజ్యోతి): నేటి సమాజంలో కులపరంగానే ఆనందంగా ఉన్న సమారాధనలు అందుకు భిన్నంగా మానవత సంస్థ ఆధ్వర్యంలో వాటికి అతీతంగా వన సమారాధన నిర్వహిస్తున్నట్టు సంస్థ అధ్యక్షుడు కొండ్రెడ్డి చిట్టెమ్మ, మాజీ అధ్యక్షుడు కొండ్రెడ్డి సత్యనారాయణ అన్నారు. ఆదివారం కైకలూరు మండలం గోపవరంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కులమతాలకు అతీతంగా కార్తీక వనసమారాధన నిర్వహించారు. వన సమారాధ నలో వందలాదిమంది ప్రజలు పాల్గొని ఆట పాటలతో ఉల్లాసంగా గడిపారు. ఉసిరిచెట్టుకు పూజ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పేద కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహకారాన్ని పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏలూరు మానవ త సేవాసంస్థ సభ్యులు దేవినేని భాస్కరరావు, నిర్మల మేదరబాబు, కైకలూరు మానవత సంస్థ సభ్యులు గుర్రం శ్యామ్‌కుమార్, మానేపల్లి శివ, గొల్లు బాబి, సమయమంతుల గోవర్ధన తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు

250 మందికి నేత్ర పరీక్షలు





ముసునూరు, గన్నవరంల్లో కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

ముసునూరు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): ముసునూరులో టీడీపీ క్లస్టర్ ఇన్‌చార్జి గార్లపాటి నరసింహారావు ఆధ్వర్యంలో విజయవాడ వాసన్ కంటి ఆసుపత్రి వైద్యుల సాయంతో ఆదివారం ఏర్పాటు చేసిన మెగా ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరాన్ని సర్పంచ్ తనయుడు, తెలుగు యువత కార్యదర్శి కొండేటి ఉదయ్‌కిరణ్ ప్రారంభించారు. వైద్యులు డాక్టర్ ప్రసూన సూమారు 250 మందికి కంటి పరీక్షలు చేశారు. వీరిలో 35 మందికి ఆపరేషన్ అవసరమని నిర్ధారించారు. వంద మందికి కళ్ళజోళ్ళు పడతాయని గుర్తించారు. మందులను ఉచితంగా అందజేశారు. ఉప సర్పంచ్ తోట శ్రీను, బీసీ సెల్ నియోజకవర్గ ఆర్గనైజింగ్ సెక్రటరీ నక్కా యోహాను, వార్డు సభ్యులు ఎస్.రాంబాబు, రెడ్డి కృష్ణ పాల్గొన్నారు.

గన్నవరంలో వంద మందికి..

మండవల్లి : తొలిదశలోనే గుర్తిస్తే కంటి చూపును కాపాడుకోవచ్చని మండవల్లి ఎస్‌ఐ సీహెచ్‌ఎస్ రామచంద్రరావు పేర్కొన్నారు. గన్నవరంలోని కమ్యూనిటీ హాలులో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక మండల కార్యదర్శి గంజాల శ్రీనివాసరావు ప్రోత్సాహంతో ఎల్‌వీ ప్రసాద్ ఐ- ఇన్‌స్టిట్యూషన్ ఆకివీడు ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎస్‌ఐ వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఎల్.ఎస్. భాస్కరరావు, మండవల్లి శాఖ అధ్యక్షుడు టి.అప్పారావు, ఐక్యవేదిక సభ్యులు గుడివాడ ప్రసాద్, కొనపరెడ్డి కోటేశ్వరరావు, సింగనపూడి అప్పారావు, తలపంటి ఆంజనేయులు, రొయ్యూరు సురేష్ తదితరులు పాల్గొన్నారు. సుమారు 100 మందిపైగా కంటిపరీక్షలు నిర్వహించగా వారిలో 15 మందికి ఆపరేషన్ చేయాల్సి ఉందని గుర్తించారు. టెక్నీషియన్ దుర్గాభవాని, సాయిలక్ష్మి పాల్గొన్నారు.

నూజివీడులో 150 మందికి పరీక్షలు

నూజివీడుటౌన్, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): మహిళల ఆరోగ్య పరిరక్షణకు త్రిదండి చిన్న జీయర్ స్వామి ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు మహిళా ఆరోగ్య వికాస కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. నూజివీడు పట్టణంలోని అన్నపూర్ణ ఆసుపత్రిలో గర్భస్థ, రొమ్ము కేన్సర్ల గుర్తింపు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. డాక్టర్ మాధవి, రవీంద్ర, అన్నపూర్ణ 150 మంది మహిళలకు పరీక్షలు నిర్వహించారని మహిళా ఆరోగ్య వికాస కేంద్రం ప్రతినిధులు దామర విజయ తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు పి.పద్మావతి, శ్యామల, ద్వారకా నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ముదినేపల్లిలో ధాన్యం రాశి పోస్తున్న యంత్రం

ముమ్మరంగా వరి కోతలు

ముదినేపల్లి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): సార్వా వరి కోతలు ముమ్మరంగా జరుగుతున్నాయి. వెదజల్లే పద్ధతిలో వేసిన వరి పొలాల్లో కోతలు సాగుతున్నాయి. మండలంలో సుమారు 17 వేల ఎకరాల ఆయకట్టులో సార్వా సాగు చేయగా, తుఫాన్ ఎఫెక్ట్‌తో సుమారు నాలుగు వేల ఎకరాల్లో వరి పంట పూర్తిగా దెబ్బతింది. మరో రెండు వేల ఎకరాల్లో పాక్షికంగా దెబ్బతింది. మూడు రోజులుగా రెండు వేల ఎకరాల్లో కోతలు పూర్తయ్యాయి. వరి కోతలకు గంటకు రూ.2 వేల నుంచి 2500 అద్దె తీసుకున్న యంత్రాల యజమానులు డిమాండ్‌ను బట్టి అద్దెను రూ.3500లకు పెంచేశారు. ఎకరా వరి కోతకు రూ.5 వేలు ఖర్చు అవుతోందని రైతులు తెలిపారు.

నవరత్నాల లోగోను తొలగించారు

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



లోగోను తొలగించిన దృశ్యం

ముసునూరు, నవంబరు 17(ఆంధ్రజ్యోతి): 'నవరత్నాలు మరవని అధికారులు' అనే శీర్షికతో ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి అధికారులు స్పందించారు. ఆదివారం ఈవోపీఆర్డీ బసవరాజు అచ్యుత సత్యనారాయణ పర్యవేక్షణలో సచివాలయ కార్యదర్శి సుకుమార్ ఆధ్వర్యంలో గోపవరం గ్రామ సచివాలయంపై ఉన్న గత వైసీపీ ప్రభుత్వ నవరత్నాల శిలాఫలకాన్ని తొలగించారు. గ్రామాల్లో సచివాలయాలపై గత ప్రభుత్వ నవరత్నాల లోగోలు, నాయకులు చిత్రాలు లేకుండా చర్యలు తీసుకుంటామని ఈవోపీఆర్డీ తెలిపారు. సచివాలయంపై లోగోను అధికారులు తొలగించడంపై ఆంధ్రజ్యోతికి టీడీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే కోటగిరి హనుమంతరావు అభిమానులు కృతజ్ఞతలు తెలిపారు.

అయ్యప్పలకు కార్తీక అన్నదానం

ముదినేపల్లి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): శ్రీహరిపురం, రంగాపురం షిర్డీ సాయిబాబా మందిరాల్లో ఆదివారం సర్వ మాలధారులకు కార్తీక అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గురుస్వాములు నీలం నాగమల్లేశ్వరరావు, వేల్పూరి నానాజీ ఆధ్వర్యంలో దాత పాతూరి మల్లికార్జునరావు, నిత్యానంద రేణుకాదేవి అయ్యప్ప, భవానీ మాలాధారులకు భిక్ష నిర్వహించారు. సుమారు 600 మంది మాలధారులు భిక్ష స్వీకరించారు. ఈ సందర్భంగా అయ్యప్పలకు పూజలు నిర్వహించారు.

క్రైమ్ కార్నర్

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



రమేష్(ఫైల్)

ముసునూరు, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి): గోపవరం గ్రామానికి చెందిన గుర్రం రమేష్(21) విద్యుత్ షాక్‌కు గురై శనివారం రాత్రి మృతి చెందాడు. గ్రామంలో ఉన్న ఆయిల్ బంక్‌లో పనిచేస్తున్న నూజివీడు మండలం పోతిరెడ్డిపల్లిలో ఉన్న అమ్మమ్మ ఇంటికి శనివారం ఉదయం వెళ్లి రాత్రి సమయంలో సీలింగ్ ఫ్యాన్ బిగిస్తుండగా ప్రమాదవశాత్తు షాక్‌కు గురయ్యాడు. బంధువులు రమేష్‌ను చికిత్స నిమిత్తం నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఆదివారం రమేష్ మృతదేహానికి పోలీసులు పోస్టుమార్టం నిర్వహించి బంధువులకు అప్పగించారు. టీడీపీ యువనేత ఉప్పలపాటి గణేష్ రమేష్, వడ్లపట్ల మురళీ, సాయిల అనిల్, చిలకంటి శేషు తదితరులు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేలను గణేష్ అందజేశారు. ఇటీవల రమేష్ తండ్రి అనారోగ్యంతో మృతిచెందగా, చిన్నపాటి ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్న కుమారుడు హఠాత్తుగా మృతి చెందడంతో తల్లి, భార్య కన్నీరుమున్నీరయ్యారు. గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

బెల్ట్ షాపుపై దాడి.. ఒకరి అరెస్టు

కైకలూరు, నవంబరు17 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో ఎక్కడైనా మద్యం బెల్ట్ షాపులు నిర్వహిస్తే ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కైకలూరు ఎక్సైజ్ సీఐ షేక్ రమేష్ అన్నారు. ఆదివారం ముదినేపల్లి మండలం ప్రొద్దువాక గ్రామంలో బెల్ట్‌షాపు నిర్వహిస్తున్నట్టు వచ్చిన సమాచారం మేరకు దాడి చేశామన్నారు. దాడిలో గ్రామానికి చెందిన కె. రామకృష్ణ ఇంటి వద్ద తనిఖీలు నిర్వహించగా పది మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు. అతడిపై కేసు నమోదు చేశామన్నారు.

ఆరుగురు జూదరుల అరెస్ట్

ఆగిరిపల్లి, నవంబరు 17 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కనసానపల్లి గ్రామంలో పేకాట స్థావరంపై ఆగిరిపల్లి ఎస్‌ఐ శుభశేఖర్ సిబ్బందితో దాడి చేసి పేకాట నిర్వహించే ఆరుగురిని అదుపులోకి తీసుకుని రూ. 10,500 స్వాధీనం చేసుకున్నారు. మండలంలో కోడి పందేలు, పేకాట నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని అసాంఘిక కార్యక్రమాల సమాచారాన్ని 112కు సమాచారం అందించాలని కోరారు. వారిపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ తెలిపారు.